ANDHRA JYOTI VIJAYAWADA Regd No HVJ 37

★★★★ Telephones 74331 74343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 153

విజయవాడ, డిసెంబరు 5, 1975 శుక్రవారం

6 పేజీలు
25 పైసలు




ప్రజాతంత్ర 7-12-75 సంచికలో

* సోలారైజింగ్ మ్యూజియం నుండి పత్రికలు మనుగడ!
* నన్నాలాల నందిలో పొయ్యిలా అవి ఎప్పుడులేనా?
* పరకాల్యం ఒకటా కాదు, మిమ్మల్నిపాలిట మీ సమస్యలు!
* చాటువుల మాటున పరిన వాదాలు (వ్యక్తిగత వ్యాసం)
నను కిత్తిగేయుల్లయితే, దగ్గంటి మోహన్ రావు, ప్రధాన 'అంతరం'; వారిచ్చిన ఉత్తరాలు సమాధానాలు

నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్-500001.

# నాగార్జునసాగర్‌కు 3.5 కోట్ల కేంద్రం అదనపు సహాయం: పోచంపాడుకు 1.5 కోట్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 4— ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి 10.40 కోట్ల రూపాయల మేరకు అదనపు ప్రణాళిక సహాయాన్ని మంజూరుచేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

వీటిలో ప్రస్తుత సంవత్సరం ఇరిగేషన్ ప్రాజెక్టులకు ముందుగా ఇచ్చిన అదనపు ప్రణాళిక సహాయం దాదాపు 57 కోట్ల రూపాయలకు పెరిగింది.

ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద 50 లక్షల హెక్టార్ల భూమికి ఇరిగేషన్ సౌకర్యాలను కల్పించాలన్న కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాలను మరింత శీఘ్రంగా అమలుపరచేటట్లు చూడడానికి ఈ అదనపు సహాయాన్ని మంజూరుచేస్తున్నారు.

కొత్తగా మంజూరుచేసిన 10.40 కోట్ల రూపాయల మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌లోని నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 3.50 కోట్లు, పోచంపాడు ప్రాజెక్టుకు 1.50 కోట్ల రూపాయలు అదనపు సాయం కింద రెండు ప్రాజెక్టులకింద అదనంగా 15 000 హెక్టార్ల భూమిని సాగులోకి తీసికువచ్చేందుకు అవకాశం ఏర్పడుతుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నీటి తీరువా రేట్లను సవరిస్తూ రాష్ట్రప్రభుత్వాలు నిర్దిష్టమైన చర్యలు తీసికొనే పక్షంమీద ఈ అదనపు సహాయాన్ని మంజూరు చేస్తారు. ప్రతి ప్రాజెక్టు కింద అదనంగా సాగులోకి తీసికొనిరాగల భూమి గురించి స్పష్టమైన వివరాలను నిర్ణయించాలని కూడా రాష్ట్రాలను కేంద్రం కోరింది.

ప్లానింగ్ కమిషన్ డిప్యూటీ చెయిర్మన్ శ్రీ పి. ఎన్. హక్సర్ హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుతో చర్చలు జరిపినప్పటి ఫొటో

# భారత-బంగ్లాల మధ్య తరచు సైనిక స్థాయిలో సమావేశాలు

## సరిహద్దు సమస్యలపై కలకత్తాలో జరిగిన చర్చలలో ఉభయదేశాల అంగీకారం

కలకత్తా, డిసెంబరు 4— భారత-బంగ్లాదేశాల సరిహద్దు సమస్యలపై మూడు రోజులపాటు ఇక్కడి ద్వితీయ స్థాయిలో జరిగిన చర్చలు నేటితో ముగిశాయి.

ఉభయదేశాల మధ్య అపోహలు, అపార్థాలు తొలగిపోవడానికి, పరస్పరం విశ్వాసాన్ని పెంచుకొనడానికి ఈ చర్చలు దోహదం చేసినవన్నీ సంతృప్తి వ్యక్తమైంది.

సరిహద్దు భద్రతాదళానికి నాయకత్వం వహించిన డిప్టీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (శ్రీ) అశ్వనీకుమార్, బంగ్లాదేశ్ రైఫిల్స్ డిప్టీ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ త్యాజిగులాం దస్తగిరి ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించారు. ఉభయదేశాల ప్రతినిధివర్గాల నాయకులు విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో అపార్థాలు తొలగిపోవడానికి, పరస్పరం విశ్వాసాన్ని పెంచుకొనడానికి ఈ చర్చలు దోహదం చేసినవన్నీ సంతృప్తి వ్యక్తమైంది

సరిహద్దు భద్రతాదళానికి నాయకత్వం వహించిన డిప్టీ ఇన్‌స్పెక్టర్ జనరల్ (శ్రీ) అశ్వనీకుమార్, బంగ్లాదేశ్ రైఫిల్స్ డిప్టీ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ త్యాజిగులాం దస్తగిరి ప్రతినిధి వర్గాలకు నాయకత్వం వహించారు. ఉభయదేశాల ప్రతినిధివర్గాల నాయకులు విడుదలచేసిన సంయుక్త ప్రకటనలో అపార్థాలు తొలగిపోవడానికి, పరస్పరం విశ్వాసాన్ని పెంచుకొనడానికి చర్చలు దోహదం చేసినట్టు వెల్లడైంది

రెండు దేశాలమధ్యగల సంక్లిష్ట కరమైన సత్సంబంధాలను విశాలం కల్పించే స్వల్పమైన సమస్యలను ఏరివేయడానికి గాను రెండు దేశాల సైనిక దళాలలోని వివిధ స్థాయిల అధికారులు తరచు సమావేశం అవుతూఉండాలని కూడా ఈ చర్చలలో అంగీకారం కుదిరింది.

ఈ సమావేశంలో రెండు దేశాల పక్షాల సమస్యల గురించి చర్చించినట్లు, పరస్పరం అంగీకారయోగ్యమైన పరిష్కారాలు కుదిరినట్టు సంయుక్త ప్రకటనలో వెల్లడైంది.

అత్యంత సుహృద్భావపూరితమైన వాతావరణంలో చర్చలు జరిగాయి. ఉభయ పక్షాలు రెండవ పక్షం అభిప్రాయాలను ఎంతో విలువమారి. పద్ధతి ధోరణిని ప్రదర్శించాయి.

సరిహద్దులో సంఘర్షణల నివారణకు, స్మగ్లింగ్ నేరాలను సరిహద్దులు దాటిపోకుండా నివారించేందుకు [illegible] వ్యక్తంచేశాయి

"రోడ్డుమీద అలా వణుకుతున్నావు, చలా?"
"కాదుగురూ, ఏక్సిడెంట్లు అవుతున్నాయని!"

# పీకింగ్ చర్చలపట్ల ప్రెసిడెంట్ ఫోర్డు సంతృప్తి

పీకింగ్, డిసెంబరు 4— చైనా నాయకులతో తాము జరిపిన చర్చలు ఎంతో సమర్థవంతంగా, ప్రయోజనకరంగా జరిగినట్టు అమెరికా ప్రెసిడెంట్ ఫోర్డు నేడిక్కడ పేర్కొన్నారు.

చైనాలో ఎర్కటన దివస రోజున చైనా ప్రీమియర్ చౌఎన్‌లైతో ప్రసంగిస్తూ ఫోర్డు ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

అమెరికా విదేశాంగ మంత్రి కిసింజర్ తమతో కలిసి చర్చలలో పాల్గొనడం ఎంతగానో తోడ్పడ్డాయని రాయన్న కొండనెలలలో జరిగిన చర్చలు పరిణామాలు వ్యక్తంకాగలవని ప్రెసిడెంట్ ఫోర్డు పేర్కొనగా, ఉపప్రధాని టెంగ్ సియావో తన పరిశీలనాన్ని వ్యక్తం చేశారు.

చర్చల వివరాలను వెల్లడించడానికి ఉభయపక్షాలవారు విముఖత వ్యక్తం చేసినా, అంతర్జాతీయ సమస్యలపైన, ఈ నెల 1న జరిగిన వియత్నాం వివాదంగానివి తేలాలన్న ప్రతిపాదికపై ఒప్పందం సాధించడానికి ప్రయత్నిస్తారు. లొమ్మిదవ్వకేసిన ఉభయ రాష్ట్రాల విదేశాంగ మంత్రులు సమగ్రంగా చర్చలు జరుపుతారు.

గోదావరి జలాల సమస్యపై మధ్య ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య గతి నెలలో ఒప్పందం కుదిరిన విషయం పాత్రికేయులకు విదితమే.

# గోదావరి జలాల సమస్యపై ఒరిస్సా, మధ్యప్రదేశ్ చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 4— గోదావరి నదిజలాల సమస్యపై ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ సత్పథి, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వి. సి. శుక్లతో ఉన్న రాత్రి స్థూలంగా చర్చలు జరిపారు.

ఈ సమస్యపై వచ్చే తొమ్మిదవ తేదీన పకడ్బందీగా చర్చలు జరపాలనికూడా నిర్ణయించారు.

వచ్చే ఎలిమిదవ తేదీన ఉభయ రాష్ట్రాల అధికారులు సమావేశమై, ఈ నదీ జలాలకు గరిష్టంగా వినియోగానికి తేలాలన్న ప్రాతిపదికపై ఒప్పందం సాధించడానికి ప్రయత్నిస్తారు. తొమ్మిదవ్వకేసిన ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమగ్రంగా చర్చలు జరుపుతారు.

గోదావరి జలాల సమస్యపై మధ్య ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య గతి నెలలో ఒప్పందం కుదిరిన విషయం పాఠకులకు విదితమే.

# పేద బాలికలకు ఇంటర్ వరకు ఉచిత విద్య: రాష్ట్ర ప్రభుత్వం యోచన

హైదరాబాద్, డిసెంబరు 4— అక్షరాలా పెనుకటడిన బాలికలకు ఇంటర్మీడియట్ వరకు విద్యాదోదన ఉచితంగా వచ్చే విద్యా సంవత్సరంనుంచి ప్రారంభించాలన్న యోచన ప్రభుత్వానికి వున్నదని విద్యాశాఖమంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు నేడు పత్రికలవారికి తెలియజేశారు.

అందుకు ప్రభుత్వానికి అయ్యే ఖర్చులపై ఒక నివేదికను జనవరిలోపల యివ్వవలసిందిగా ఉన్నతవిద్యాశాఖ డైరెక్టరును కోరడంజరిగిందని అన్నారు.

ప్రస్తుతం ఎస్.ఎస్.సి. వరకు బాలికలకు ఉచిత విద్యాదోదన వున్నది

పరీక్షల ఖర్చులకు గాను బాలికలకు ప్రత్యేకంగా ఆర్థిక సహాయంచేసే ఆవకాశం కూడా ఏర్పరిస్తున్నట్టు విద్యామంత్రి తెలియజేశారు.

## సల్గాంధ, బంపరు, మెదక్‌లలో మహిళా కళాశాలలు

అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో మహిళలకు విద్యా సంబంధమైన హక్కులు మెరుగుపరిచాలన్నదే ఈ ఉద్దేశమని శ్రీ కృష్ణారావు పేర్కొంటూ, మహిళలకు ప్రత్యేకంగా డిగ్రీ కళాశాలలులేని జిల్లా కేంద్రాలలో సల్గాంధ, బంపరు, మెదక్ ఇండియలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభించాలన్న ప్రతిపాదన కూడా వున్నదని అన్నారు.

## తాలూకా కేంద్రాలలో బాలికలకు ఉన్నత పాఠశాలలు

ప్రతి తాలూకా కేంద్రంలోను బాలికలకు ప్రత్యేకంగా ఉన్నత పాఠశాలలను, హాస్టల్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది బాలికలకు ప్రత్యేకంగా ఒక ఉన్నత పాఠశాల త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలియజేశారు.

రాష్ట్రంలో మహిళలకు ప్రత్యేకంగా మెడికల్ ఎక్స్‌టెన్షన్ కాలేజిని ఏర్పాటు చేయాలని వున్న అవకాశాలను పరిశీలించి సిఫారసులు చేయవలసిందిగా పాఠశాల విద్యాశాఖ డైరెక్టరును కోరడం జరిగిందని అన్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి బాలికల విద్యా సంస్థలలో 47 సంవత్సరాలకు లోపు వున్న పురుషులను నియమించరాదని, సహవిద్య వున్న పాఠశాలలో కనీసం ఒక మహిళను ఉపాధ్యాయినిగా నియమించాలన్న నిర్ణయం తీసుకున్నట్టు విద్యాశాఖ మంత్రి తెలియజేశారు.

సహ విద్య వున్న విద్యాసంస్థలలో సీట్ల కేటాయింపులో, షెడ్యూల్డు తెగలకు, షెడ్యూల్డు కులాలకు పెనుకటడిన వర్గాలవారికి కేటాయించవలసిన స్థానాలలో సగం వాటికి చెందిన బాలికలకు కేటాయించాలన్న నిర్ణయం కూడా తీసుకొనడం జరిగిందని అన్నారు.

రాష్ట్రంలో మహిళా విద్యకు సంబంధించిన వివిధ సమస్యలను పరిష్కరించడంకు పాఠశాల విద్యాడైరెక్టరేట్‌లో వున్న డాయింట్ డైరెక్టర్ శ్రీమతి కమలా రాపోలను ప్రత్యేకంగా నియమించడం జరిగిందని. మహిళలు, బాలికల రాష్ట్ర విద్యామండలికి ఆమెను కార్యదర్శిగా నియమించడం జరిగిందని విద్యా మంత్రి తెలియజేశారు.

సహ విద్య వున్న విద్యాసంస్థలలో సీట్ల కేటాయింపులో, షెడ్యూల్డు తెగలకు

# భారత ప్రభుత్వం కృషికి ప్రెసిడెంట్ సాదత్ మద్దతు

కైరో, డిసెంబరు 4— భారత దేశంలో సాంఘిక న్యాయాన్ని, రాజకీయ సుస్థిరతను సుప్రతిష్ఠం చేయడానికి, అన్ని స్థాయిలలోను సర్వతోముఖాభివృద్ధిని సాధించడానికి విశ్వప్రయత్నం లో, సాహసోపేతంగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ అనుసరిస్తున్న విధానాలను ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ ప్రశంసించి, శ్రీమతి గాంధి గైకొన్న అత్యవసర చర్యలను తాము పూర్తిగా బలపరుస్తున్నట్టు ప్రకటించారు.

భారత రాష్ట్రపతి గౌరవార్థం చరిత్రాత్మకమైన 'అబ్దీన్' భవనంలో జరిపిన విందు సందర్భంగా నిన్న ప్రసంగిస్తూ ప్రెసిడెంట్ సాదత్ ఈ ప్రశంస చేశారు.

ఉభయ దేశాలమధ్యగల చిరస్థాయి సంబంధాలను, అరబ్ ప్రజల ఉద్యమాలను ఇండియా అందిస్తున్న చేయూతను ప్రెసిడెంట్ సాదత్ ఈ సందర్భంగా ప్రస్తావించి, అందుకై కృతజ్ఞతలను వ్యక్తం చేశారు.

అక్రమిత అరబ్ భూభాగాల విషయంలో సిద్ధాంత సంబంధమైన అరబ్ ప్రజల పోరాటాన్ని భారత ప్రజలు, ప్రభుత్వం బలపరచడం హర్షదాయకమైన విషయమని. న్యాయమైన అరబ్ హక్కుల పరిరక్షణకు, దురాక్రమణకు స్వస్తిచెప్పడానికి అన్ని ఘట్టాలలోను అరబ్‌లకు ఇండియా సహకరిస్తూ వచ్చిందని ప్రెసిడెంట్ సాదత్ పేర్కొన్నారు.

పశ్చిమ జనరల్ అసెంబ్లీ చర్చలలో పాలస్తీనా ప్రజల హక్కులను ఇండియా బలపరచినందుకు అరబ్ ప్రజల తరపున, ఈజిప్టు తరపున కూడా ప్రెసిడెంట్ సాదత్ తన కృతజ్ఞతను వ్యక్తంచేశారు.

## రాష్ట్రపతి వివరణ

ప్రెసిడెంట్ సాదత్‌తో నిన్న భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ జరిపిన చర్చల సందర్భంగా భారతదేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించడానికి గల కారణాలను వివరించారు.

భారతదేశపు సుస్థిరతను, రక్షణ పాటవాన్ని నిలబెడ్డడానికే ఈ చర్యలను గైకొనడం జరిగినట్టు రాష్ట్రపతి వివరించగా, ఈ చర్యలను తాము పూర్తిగా బలపరుస్తున్నట్టు ప్రెసిడెంట్ సాదత్ పేర్కొన్నారు

# వ్యాన్‌తో టాక్సీడీకొని ముగ్గురి మృతి

త్రివేంద్రం, డిసెంబరు 4—ఇక్కడకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో వెంబాయం వద్ద ప్రయివ్టు రవాణాసంస్థ సంచార వ్యాన్, టాక్సీకారు మొన్న పొయుంత్రం డీకొనడంవల్ల ముగ్గురు, అక్కడికక్కడే మరణించారు. మరి అయిదుగురు గాయపడ్డారు.

గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది

# బహుళజాతి గుత్త సంస్థల కార్యకలాపాలపై గట్టినిఘా

## అంతర్జాతీయ ఫాసిస్టు వ్యతిరేక మహాసభకు సమర్పించిన ప్రత్యేక పత్రంలో విజ్ఞప్తి

పాట్నా, డిసెంబరు 4— పెక్కు పేదదేశాలలో అమెరికా సామ్రాజ్యవాదం ఒక మచ్చుగా వుంటున్న వాటి అర్థిక వ్యవస్థ పెద్దగుండెలను ఆక్రమించి వున్న బహుళ జాతి గుత్త సంస్థల కార్యకలాపాలపై గట్టి నిఘా వుంచాలని నేడిక్కడ ప్రారంభమైన అంతర్జాతీయ ఫాసిస్టు వ్యతిరేక మహాసభలో పాల్గొన్న జాతీయ సమ్మేళన కమిటీ సమర్పించిన పత్రంలో కోరారు.

"పశ్చిమ దేశాల దోపిడీ - గుత్త సంస్థలు - నిజం" అన్న అంశంపై జాతీయ సమ్మేళన కమిటీ అధ్యక్షుడు శ్రీ హర్షదేవ్ మాలయా అధ్యక్షతన చేసిన ఆ పత్రంలో, ఇలా పేర్కొన్నారు. అంతర్జాతీయ సంస్థలు పరోక్షంగా ఆర్థిక వ్యవస్థలను [illegible] ఆధీనంలో వుంచుకొని [illegible] ఆర్థిక వ్యవస్థలను [illegible] ఆధీనంలో [illegible] ఆర్థిక వ్యవస్థలు [illegible] ఆధీనంలో [illegible] పేదదేశాలు

| 1975 డిసెంబరు 5 శుక్రవారం | 1975 డిసెంబరు 6 శనివారం |
|---|---|
| శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర శు॥ తదియ: రా॥ 2-38 పూర్వాషాఢ: రా॥ 4-57 వర్జ్యం: మ॥ 2-34 నుంచి 4-10 వరకు | శ్రీ రాక్షస నామ సంవత్సర మార్గశిర శు॥ చవితి: రా॥ 2-41 తదుత్తరాషాఢ: రా॥ 4-13 వర్జ్యం: మ॥ 1-04 నుంచి 2-41 వరకు |

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

## ఇండో-నేపాల్ సంబంధాలు

నిజానికి, ఇండియా, నేపాల్‌ల మధ్య కలతలు పుండనవసరం లేదు.

రెండు ఇరుగు పొరుగు దేశాలు; సాంస్కృతికంగా ఎంతో సన్నిహితత్వంగల దేశాలు; పరస్పరం రక్షణ సుఖాలలో పాలు పంచుకుంటున్న దేశాలు; నేపాల్ నిర్మించుకుంటున్న త్రిశూలి మొదలైన ప్రాజెక్టులకు ఇండియా సహాయం చేస్తున్నది కూడా.

అయినా, దురదృష్టవశాత్తు, రెండు దేశాల మధ్య వుండవలసినంతటి సన్నిహితత్వం కానరావడంలేదు. రాజు మహేంద్ర హయాంలో నేపాల్‌లో "పంచాయతీ ప్రజాస్వామ్యం" అమలులోకి వచ్చింది. భారతీయ నాయకులు ఆ పద్ధతిని అప్పటిలో విమర్శించడం వల్ల ఇండియాపట్ల నేపాల్‌లో కొన్ని అపోహలు ఏర్పడినమాట నిజమే. అంతేకాక, 1950 ప్రాంతాలలో ప్రజా ప్రభుత్వం కోసం నేపాలీ కాంగ్రెసు నాయకులు జరిపిన పోరాటానికి పొరుగుదేశమైన ఇండియా మద్దతు కలదన్న అపోహకూడా నేపాలీ పరిపాలకులకు వుండేది.

అయితే, ఇవి కేవలం అపోహలు మాత్రమేనని భారతీయ నాయకులు ఎన్నోసార్లు స్పష్టం చేశారు. నేపాల్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవాలన్న వుద్దేశ్యం తమకు ఎంత మాత్రం లేదని, ఏ దేశమైనా తన ఇచ్ఛ వచ్చిన రూపంలో ప్రజాస్వామ్యాన్ని అమలుపరచుకోవచ్చునని ఎన్నోసార్లు వారు స్పష్టం చేయడం జరిగింది.

అయినా, అప్పుడప్పుడు నేపాల్‌లోని భారతీయ వ్యతిరేకశక్తులు తలయెత్తుతూనే వున్నాయి. ఏదైనప్పటికీ, భారతదేశంపై దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తూనే వున్నాయి. ఉదాహరణకు, సిక్కిం సమస్యపై, భారత దేశంలో అత్యయిక పరిస్థితిపై నేపాల్‌లోని కొన్ని భారతీయ వ్యతిరేక శక్తులు ఇండియాపై దుమారాన్ని రేపాయి. బహుశా ఈ శక్తులకు భారతదేశం పొరుగు దేశాల ప్రోత్సాహంకూడా వుండవచ్చు.

ఏమైనా, ఈ పరిస్థితి ఉభయ దేశాలకు శ్రేయస్కరం కాదని నేపాల్ కొత్త ప్రధాని డాక్టర్ తులసిగిరి గుర్తించడం ముదావహం. మొన్న ఆయన ఇక్కడ వుండగా భారతీయ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఉభయ దేశాలమధ్య సత్సంబంధాలనే తాము కోరుకున్నామని, ఈ రెండు దేశాలమధ్య అపోహలు తొలగించడానికి ద్వైపాక్షిక చర్చలను తాముగా ప్రారంభించడానికి తమకు అభ్యంతరంలేదని పేర్కొన్నారు.

శుభం నేపాల్ విషయంలో ఇండియా ఎన్నడూ అపోహలు పెట్టుకోలేదు. ఇండియాకు సంబంధించినంత వరకు ఇరుగు పొరుగు దేశాలలో మైత్రి పూర్వకమైన సంబంధాలనే అది ఎప్పుడూ కోరుతూవచ్చింది

శతాబ్దాల తరబడి సన్నిహిత సంబంధాలు గల దేశాల మధ్య-సాంస్కృతికంగాను, తదితరంగాను ఎన్నో సామ్యాలుగల దేశాల మధ్య-లతలు పుండడం ఆ దేశాలకు ఎంత మాత్రం శ్రేయోదాయకం కాదు. ఇండియా, నేపాల్‌ల మధ్య వున్న అపోహలు ఎంత త్వరగా తొలగిపోతే రెండు దేశాలకు అంత మంచిది

## షిల్లాంగ్ ఒప్పందానికి అజ్ఞాత నాగా ప్రభుత్వం ఆమోదం

కోహిమా, డిసెంబరు 4—నాగాలాండ్‌లో పరిస్థితి పునరుద్ధరణకు గత సవంబరు 11వ తేదీన కుదిరిన షిల్లాంగ్ ఒప్పందాన్ని "ఫెడరల్ ప్రభుత్వం" ఉన్నతస్థాయి సమావేశం ఆమోదించినట్లు తెలిసింది. నిన్న ఇక్కడ అధికవర్గాలు తెలియజేశాయి.

మూడురోజులపాటు జరిగిన ఆ ఉన్నతస్థాయి సభ మొన్న సాయంత్రం ముగిసింది. ఉన్నత అంగాదు ప్రాంతంలోని దిమాపూర్‌వద్ద సమావేశం జరిగింది. "ఫెడరల్ ప్రభుత్వం" అధ్యక్షుడు డాక్టర్ హోం మంత్రి తిన్లో మేడోమ చెకిక ప్రధానకార్యదర్శి ఇవ్ నెంటి జమలో కీడూలీ షిల్లాంగ్ కూడా ఆ సమావేశంలో పాల్గొన్నారు. వున్నారు.



## కాలేజి సైన్స్ టీచర్లకు అవార్డులు

న్యూఢిల్లీ, డిసెంబరు 4— విజ్ఞాన శాస్త్ర బోధన అధ్యాపకులకు అత్యుత్తమ పద్ధతులలో ప్రత్యేకంగా కృషిచేసిన అధ్యాపకులకు నేషనల్ అవార్డులు జమ్మూకశ్మీరుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిర్ణయించింది. ఈ కమిషన్ ముగించిన కళాశాల కళాశాలల్లో అధ్యాపకుల అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులకు ఈ అవార్డులు ఇస్తారు

## యూరోపియన్ పార్లమెంట్‌కు ప్రత్యక్షపు ఎన్నికలు

రోమ్, డిసెంబరు 4— యూరోపియన్ కామన్ మార్కెటు నాయకులు పశ్చిమదేశాల తొమ్మిది రాజ్యాలకు జాయింట్ పార్లమెంట్‌కు ప్రత్యక్షపు ఎన్నికలు జరపాలన్న మార్గానికి చిన్న నిర్ణయించారు. 1978 లో యూరోపియన్ పార్లమెంట్‌కు ప్రత్యక్షపు ఎన్నికలు జరపాలన్న మార్గానికి ఈ సమస్య సూచించింది.

## అంగోలా సైనికులు నెటో ప్రకటన

లువాండా, డిసెంబరు 4— అంగోలా ప్రెసిడెంట్ అగోస్తినో నెటో తమ దేశభాగానికి సమగ్రతను పరిరక్షించడంలో పడిన బాధ్యతకు వ్యతిరేకంగా తన ప్రభుత్వం జరుపుతున్న పోరాటాన్ని అమెరికన్, సోవియట్ దేశాలు బలపరుస్తున్నాయని చెప్పాడు.

## సిరిమావో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం

కొలంబో, డిసెంబరు 4—టామిల్ అమ్మాయిలను నిషేధించి జారీచేయబడిన ఉత్తర్వు దృష్ట్యా తన సొంత అనుచరుల ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఆరోపిస్తూ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడానికి పార్లమెంట్‌లోని పదహారు మంది ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇచ్చారు.

# 'మహిళల హక్కుల రక్షణకై ప్రత్యేక చట్టం అవసరం'

## ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 4— మహిళల హక్కులు పరిరక్షణకు సమాజంలోవారికి న్యాయబద్ధమైన స్థానాన్ని కల్పించడానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని కోరుతూ ఇన్న ఇక్కడి జరిగిన మహిళల జాతీయ స్థాయి సదస్సు తీర్మానించింది.

ఈ సదస్సును కేంద్ర హోం మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు

అర్హత కారణాలు లేక కుటుంబ నియంత్రణ సరళాలు లేక అధ్యాత్మికపరమైన దృష్ట్యా బ్రహ్మచర్యం పాటించడం లేదని సంబంధాలలో తమ భర్తలతో దాంపత్య జీవితం నిరసనంగా వుంటే స్త్రీలు కూడా మహిళలకు వుండాలని ఈ సదస్సు సూచించింది.

నగ్నంగానైనా, అరనగ్నంగానైనా, అటువంటి భంగిమలలోనైనా మహిళల చిత్రాలను నిషేధించాలి. ప్రదర్శన వస్తువులు, మ్యాగజైన్లు, పుస్తకాలు వంటివాటిలో వినోదాన్ని అనుమతించరాదని కూడా ఈ సదస్సు తీర్మానించింది. ఇటువంటి బొమ్మలలో, అసభ్యకరమైన వ్యాఖ్యలలో, ప్రదర్శనలు మొదలైన వాటివల్ల మహిళలను గురించి యువతరంలో తప్పుడు అభిప్రాయాలు కలుగడానికి అవకాశం వున్న దృష్ట్యా ఇటువంటివాటిని చురుకుగా నిషేధించాలనికూడా సదస్సు తీర్మానించింది.

కేరళ నిర్మాత్యాలను, వైదిక ఉద్దేశాలను రేకెత్తించే కిల్పాలు పెయింటింగులను, అంతేగా పోటీలను నిషేధించాలని కూడా ఈ సదస్సు ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సదస్సులో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, సాంఘికంగా, ఆర్థికంగా మహిళలకు వివాదాన్ని కల్పించడం అవసరమని ఉద్ఘోషించారు. మహిళలకు సామాజికంగా సమానత్వాన్ని కల్పించాలని కూడా శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఆనీ కృష్ణయ్యర్ ప్రసంగిస్తూ, మహిళలకు నిధాయతీలో న్యాయాన్ని సమకూర్చాలని, దీనికి ఇటువంటి మహిళల పోరాటానికి దోహదంకాగలదని, మారుతున్న సామాజిక చైతన్యం ఉన్నదని అన్నారు.

## 10వ శతాబ్దపు 'చాముండేశ్వరి' విగ్రహం

ఊటీ, డిసెంబర్ 4— ఇక్కడ ఒక వీధి వెడల్పుచేయడానికి త్రవ్వకాలు జరుపుతుండగా 10వ శతాబ్దానికి చెందిన "చాముండేశ్వరి" విగ్రహం కనుగొన్నారు.

విక్రమ విశ్వవిద్యాలయం పురాతత్వ శాఖకు చెందిన డాక్టర్ వి. ఎస్ వకంకర్ నిన్న ఇక్కడి యు. ఎస్. ఐ విలేకరులతో మాట్లాడుతూ, ఆ విగ్రహానికి నాలుగు చేతులు వున్నాయని చెప్పారు. ఆ విగ్రహం వార్మార్ కాలం (రాజరాజ చోళునికి చెందినదని, అన్నారు శతాబ్దాన్ని పద్ధతి ప్రకారంగా వుండేదని ఆయన చెప్పారు.

# ఇజ్రాయెల్‌కు ఆర్థిక, ఆయుధ సహాయంపై ఆంక్షలకు విజ్ఞప్తి

## సమితిలో 18 రాజ్యాలచే తీర్మాన ప్రతిపాదన

న్యూయార్క్, డిసెంబరు 4—పశ్చిమ జనరల్ అసెంబ్లీ సమావేశాలు సోమవారం ఫిబ్రవరి చేసిన తరువాతనే ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాలలో అరబ్ దేశాలు ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఉత్పత్తిచేయడం ఆపివేయాలని ఆరు ప్రధాన పశ్చిమ దేశాలు ఆదేశించాలని ఆఫ్రికా దేశాలు ఒత్తిడి చేశాయి.

అరబ్ ఫిదాయీన్‌లు అక్రమించుకొని పాలస్తీనా ప్రాంత పోర్టులను ధ్వంసం కావించి ఇజ్రాయెల్ ప్రవర్తిస్తున్నందుకాలం ఇజ్రాయెల్‌కు ఆర్థిక సహాయాన్ని కూడా, ఆయుధ సహాయాన్ని కూడా అందజేయరాదని కోరే ఒక తీర్మానాన్ని నిన్న 15 దేశాలు సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రతిపాదించాయి. ఈ తీర్మానాన్ని ఎతివాదించిన దేశాలలో ఇండియా కూడా ఉన్నది.

ఇజ్రాయెల్ విషయంలో జనరల్ అసెంబ్లీ చేసే తీర్మానాలను నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం అమలు చేయడానికి భద్రతామండలం చర్యలను గైకొనాలని కూడా ఈ తీర్మానంలో అభ్యర్థించడం జరిగింది.

### లెబనాన్ ఫిర్యాదు

ఉత్తర దక్షిణ లెబనాన్‌లలో పాలస్తీనా శరణార్థుల శిబిరాలపై ఇజ్రాయెలీ జెట్ విమానాల దాడులు పెరిగినట్లైన పరిస్థితిపై చర్చించగోరి భద్రతా మండలి సమావేశం కావాలని లెబనాన్ నిన్న అభ్యర్థించింది.

భద్రతామండలి సమావేశానికై లెబనాన్ ఇచ్చిన అభ్యర్థనను తిరస్కరించడానే చెప్పింది.

పాలస్తీనా విమోచనోద్యమ ప్రతినిధులు కూడా భద్రతామండలి సమావేశంలో ప్రసంగించడానికి అనుమతించాలని అభ్యర్థన చేశారు. భద్రతామండలి సమావేశం ఏర్పాటు విషయమై చర్చిస్తున్న అభ్యర్థనలపై మండలి అధ్యక్షుడు చేవల్ రివర్స్ సమాలోచనలు ప్రారంభించారు.

## వెంగళరావు ప్రభుత్వం విజయాలపై రాష్ట్రంలో జనవరి 10 న సభలు

### విజయవాడలో శ్రీ వీరమాచనేని ప్రకటన

విజయవాడ, డిసెంబరు 4— ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధికారంలోకి వచ్చి జనవరి 10వ తేదికి రెండేళ్లు పూర్తి కానున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేందుకు రాష్ట్రమంతటా కాంగ్రెసు వాదులనుద్దేశించి సమావేశాలు ఇవ్వగలమని వి. వి. వి. అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ నేడిక్కడ తన గౌరవార్థం జరిగిన విందులో ప్రకటించారు.

ఆంధ్ర నేషనల్ మజ్దూర్ ఫోరమ్, ఇండస్ట్రియల్ కల్చరల్ అసోసియేషన్, ఇంటో అరబ్ మైత్రి సంఘం ఇక్కడి నటరాజ్ హోటలులో శ్రీ వీరమాచనేని అభినందన సభ ఏర్పాటుచేశాయి.

సభకు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి సూర్యాదేవర అన్నపూర్ణమ్మ అధ్యక్షత వహించారు.

తొలుత, స్వాగత సమితి తరపున పరిధిహ్మన్ అహ్మద్ స్వాగతం చెప్పారు.

శ్రీ వీరమాచనేని గత దశాబ్దాలు పైగా కాంగ్రెసు సంస్థకు చేసిన సేవలను కొనియాడుతూ శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, పట్నాయకులను సద్భావాపుత్రపాటి కుటుంబరావు ప్రసంగించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని సమితి రీతిలో కృతజ్ఞతలు తెలియచేస్తూ నమ్రతతో కాంగ్రెసు సంస్థను కృషిచేయగలనని అన్నారు.

విజయవాడ కోవరేటివ్ సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఉపమోలు వెంకయ్య, శ్రీ కూనల పూర్ణచంద్రరావు, శ్రీ జె. ప్రసాద్ వేదిక అలంకరించారు.

కూనల పూర్ణచంద్రరావు వందన సమర్పణ చేశారు.

## పొగాకు ఎగుమతులలో ఇండియా వైఫల్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 4— పొగాకు ఉత్పత్తిలో అమెరికా, చైనాల తరువాత స్థానంలో వున్నప్పటికీ, ప్రపంచ మార్కెట్టులో పొగాకు అమ్ముకోవడానికి వున్న అవకాశాలను ఉపయోగించుకోవడంలో భారతదేశం విఫలమైంది. ప్రపంచంలోని పొగాకు ఎగుమతుల అభివృద్ధిపై కెక్లరేట్ పరిశీలనలో విదేశ వాణిజ్య జాతీయ సంస్థ జరిపిన పరిశీలనవల్ల ఈ నిర్ణయానికి వచ్చారు.

భారత దేశంలో దాదాపు 4,50,000 హెక్టార్లలో పొగాకు పండిస్తున్నారు. సంవత్సరానికి సగటున 36 కోట్ల కిలోగ్రాముల పొగాకు ఉత్పత్తి చేస్తున్నారు.

ఐరోపా ఉమ్మడి మార్కెట్టులో పరిస్థితి నిర్దిష్టంగా అంచనా వేయడానికి ఈ అధ్యయనం జరిపారు.

ఇటీవలి సంవత్సరాలలో అమెరికన్ బ్లాక్ బర్లీ సిగరెట్లను తయారు చేసిన పొగాకుకు విదేశాలలో గిరాకీ పెరిగినప్పటికీ, ఆ విషయంలో కూడా భారతదేశం ఎక్కువ ఎగుమతులు చేయలేకపోయిందని ఆ పరిశీలనలో పేర్కొన్నారు.

ప్రపంచంలో మొత్తం పొగాకు దిగుమతులు ఇదివరకు ఎన్నడులేనంత స్థాయికి 26 కోట్లపౌండ్లకు పెరిగింది. 11 కోట్ల పౌండ్లు ఉత్పత్తిచేసిన వర్జీనియా పొగాకు కూడా దిగుమతి అయ్యింది. ప్రధానంగా దిగుమతి చేసుకొనే దేశాలు ఇంగ్లండు, అమెరికా, ఫ్రాన్స్, సోవియట్ యూనియన్, జపాన్ దేశాలు ఈ దిగుమతులలో సగంవరకు కొంటాయి.

ఐరోపా ఉమ్మడి మార్కెట్లు 1974 లో 13 కోట్ల పౌండ్ల పొగాకు దిగుమతి చేసుకొని ప్రథమ స్థానంలో వుంది.

## తమిళనాడు పాతకాంగ్రెసు నిర్ణయంపట్ల కేంద్రమంత్రి హర్షం

పుదుచ్చేరి, డిసెంబరు 4— కాంగ్రెసులో విలీనం కావడానికి మొన్న తిరుచునాపల్లిలో సమావేశమైన తమిళనాడు పాత కాంగ్రెసు ప్రత్యేక కమిటీచేసిన నిర్ణయం పట్ల కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ శంకరదయాళ్ శర్మ నిన్న హర్షం వెలిబుచ్చారు.

ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ, "మేమంతా ఆదే కోరుతున్నాం. ఆ విషయం గురించి మాకు అసమానం లేదు. ఆ విధంగా నిర్ణయం చేసినందుకు సంతోషంగా వుంది" అని ఆయన అన్నారు.

ఈ విషయంపై వ్యక్తిగత శ్రీ. కామరాజ్‌తో లోగడ జాతీయ చర్చలు జరిపినట్లు కూడా శ్రీ శర్మ తెలియజేశారు

పుదుచ్చేరిలోని పాత కాంగ్రెసును గురించి చెబుతూ ఆ పార్టీ కాంగ్రెసులో విలీనం కావడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన చెప్పారు.

### శ్రీ రామచంద్రన్‌చే నేడే కార్యవర్గం సమావేశం ఏర్పాటు

మద్రాసు, డిసెంబరు 4—తమిళనాడు పాత కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఏ రామచంద్రన్ అడ్‌హాక్ కార్యవర్గ సమావేశాన్ని డిసెంబరు ఆయిదవ తేదీన మద్రాసులో ఏర్పాటు చేశారు.

ఆ సమావేశంలో పార్టీలో వచ్చిన కొత్త పరిణామాలను గురించి పరిశీలించడం జరుగుతుందని ఆయన నిన్న విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

### శ్రీ రరుణానిధి హాజరు

మద్రాసు, డిసెంబరు 4— కాంగ్రెసులో విలీనం కావాలని తమిళనాడు పాత కాంగ్రెసు చేసిన నిర్ణయం పట్ల గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ హితేంద్రదేశాయ్ నిన్న ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు.

### జె. పి. ఆరోగ్య స్థితి

పాట్నా, డిసెంబర్ 4— శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఉత్సవంగా వున్నారని, సిటీ ఆసుపత్రి మంచి ఆరోగ్యాహారం తీసుకున్నారని డాక్టర్ అనుపత్రి అధికారులు ప్రకటించారు.

## భద్రానదిలో బోటు ప్రమాదం

### తొమ్మిదిమంది మృతి

బెంగుళూరు, డిసెంబరు 4— భద్రా నదిలో మొన్న చిక్కమగళూరు జిల్లా నరసింహరాజపురం తాలూకాలోని హెచ్చే గ్రామంవద్ద ఒక బోటు మునిగిపోవడం వల్ల ఒక మహిళ, ఎనిమిది మంది బాలబాలికలు మునిగిపోయారు.

నిన్న ఇక్కడ విడుదలచేసిన పోలీసు పత్రికా ప్రకటనలోనుంచి కొరికపూజ సందర్భంగా నదికి రెండవ వైపునున్న భవానీ సాగర్ ఈశ్వర దేవాలయ సందర్శనానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలియజేశారు.

బోటు నడిపే వ్యక్తి కాకు బయట పడడమే కాకుండా, ఒక బాలికను కూడా రక్షించాడని అధికారులతో పేర్కొన్నారు.

వారి భౌతిక కాయాలను కనుగొనడానికి పోలీసు మానవరహిత హెలికాప్టర్ ఎర్పాట్లుచేశారు.

## వాణిజ్యం పన్నులశాఖ పటిష్ఠతకు చర్యలు

### ఆర్థిక శాఖ మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 4— వాణిజ్య పన్నుల శాఖను ఇంకా పటిష్ఠంచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు గాను పాతిక సమీపాన 39 లక్షల రూపాయల వ్యయం అయ్యే పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది అర్థిక శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఇక్కడి చెప్పారు.

వాణిజ్య పన్నులు కూడా అర్థిక శాఖ మంత్రి ఆధ్వర్యంలోనే వున్నాయి. అదికాకుండా తోను. అనధికారులలోను, వాణిజ్యపన్నుల వసూలు రాష్ట్రస్థాయి సంఘాల సంఘంలోను జరిపిన చర్చల ఫలితంగాను వివిధ స్థాయిలో సాధారణ అమ్మకం పన్ను, కేంద్ర అమ్మకం పన్ను, విదేశ ప్రదర్శనలపై పన్నులను చెల్లించకుండా ఎగవేయడాన్ని నిరోధించడానికి వచ్చిన సూచనల ప్రాతిపదికన, ప్రభుత్వం ఈ పథకాన్ని మంజూరుచేయడం అవసరం అయిందని అయన చెప్పారు. ఈ శాఖ చేయవలసిన పని చాల అధికంకావడమే యిందుకు కారణం.

1973-74లో సాధారణ అమ్మకం పన్ను రూపేణ 6708.93లక్షలు ఆదాయం. కేంద్ర అమ్మకం పన్నులరూపేణ 985.70 లక్షల ఆదాయం వచ్చాయి. 1974-75లో సాధారణ అమ్మకం పన్నుల రూపంలో 9999.89 లక్షలు కేంద్రపన్నుల రూపంలో 1461.19 లక్షలు వచ్చాయి. అనగా ఈ రెండు అద్దంలో ఆదాయం 49.06 శాతం, 48.25 శాతం పెరిగాయి.

1974-75 లో ఈ పన్నుల వసూలు లక్షలు మొత్తం 40 లక్షల రూపాయల బడ్జెటు ఎస్టిమేటు చేసిన పరిధిగా పైన పేర్కొన్న అదనపు ఆదాయం చేరగలదే కాక, ఇతర పద్దులలో కూడా పూర్వంకంటే అధిక ఆదాయం వచ్చిందని మంత్రి శ్రీ రంగారెడ్డి వివరించారు. తనిఖీలు అధికంగా చేయడం, దాడిపెట్టిన సరకుల అమ్మకీ తీసి పన్ను విధించడం ఇలా ఆదాయం అధికంకావడానికి కారణాలు.

ఇన్నితంగా నిజాయితీలో వ్యవహరించి, పన్ను చెల్లించకుండా ఎగవేసే పద్ధతికి స్వస్తి చెప్పవలసిందిగా పన్నులు చెల్లించేవారికి, ముఖ్యంగా వ్యవహారం పన్నులను వసూలుచేసే అధికారులకు అర్థిక శాఖ మంత్రి విజ్ఞప్తి చేశారు

విదేశం పన్ను ఎగవేత గురించి కూడా సమీక్షలోనే. ఇతరత్రాను పన్నుల విషయాల సంగతి మంత్రి ప్రస్తావించి 1974-75లో అధికారుల కృషి ఫలితంగా ఆ పద్దున ఆదాయం కూడా 1119 లక్షలు పెరిగిందని చెప్పారు.

ఎవరికి ఎట్టి ఇబ్బంది కలుగచేయడం ప్రభుత్వ లక్ష్యం కాదని మంత్రి స్పష్టం చేస్తూ, తనిఖీచేసే అధికారులలో పూర్తిగా సహకరించవలసిందిగా వ్యాపారస్థులకు విజ్ఞప్తి చేశారు.

## జనవాక్యం

### వైద్య సిబ్బంది పని వేళలు

ప్రభుత్వం అనుమతులలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది పని వేళలను ఇటీవల ప్రభుత్వం అధికారుసారం మార్చారు. ప్రభుత్వం దృష్టిలో ఉదయం ఎనిమిది నుంచి 12 వరకు మరల సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు. ఈ వేళలు చాలా సక్రమమైనవని కొంత మంది ప్రజల దృష్టిలో రెండు భాగాలు డాక్టర్లు ఆసుపత్రిలో దొరకుతూనే వుండాలి. దాని, వైద్యులు ఇది నిర్ణీత సమయంకాదు.

ఉదయం 11 గంటల వరకు, పని చేసి, గంట వ్యవధిలోనే 12 గంటల వరకు మాత్రమే ఇన్ చేసేవారిని చూడకొనే అవకాశం వున్నది పేరికి పూర్తిగా వైద్యం చేయడం గంటలో పూర్తికాదు. తిరిగి వాతావేళ నడుపబడే వైద్య సిబ్బంది వేళ ఎవిధేయింపడం ఉచితం. ఉదయం ఎనిమిదిదుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు; డ్యూటీ రోజున మధ్యాహ్నం రెండు గంటలదుంచి మరల ఉదయం ఆరు గంటలవరకు పని చేయడమే మంచిది. మిగిలిన వేళల్లో అవసరమైతే లర్. ఎం. టి. సహాయం పడగలదు

ఈ విధమైన సవరణలో రోగులకు పూర్తిగా వైద్యం చేయడానికి ఎక్కువ సమయం లభించగలదు.

ప్రభుత్వం ఇంగితం ఇట్టపడదని పక్షంలో బదిలీ పిటిషన్లు వాడుకుని ప్రత్యేకంగా చేయించి, వాడుకుని ప్రత్యేక వైద్య సదుపాయాలను కల్పించి అవసరం నిర్వహించి ఎర్పాటు చేయవలసని కోరుతున్నాను.

డాక్టరు తొన్నలగిత్త రామకృష్ణమూర్తి, బందరు, కృష్ణాజిల్లా

### కీర్తిశేషుని కుటుంబానికి గౌరవమైన సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

తాడేపల్లి మునలయ్య, పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ జాతీయ చైర్మన్

### క్రికెట్ క్రీడాకారులకు అభినందనలు

సింగపూర్‌లో జరిగిన మూడవ అసిరా క్రికెట్ టోర్నీ "డ్రా"గా ముగిసిందనికి కారణులై సహారికి నా అభినందనలు. రెండవ ఇన్నింగ్స్‌లో భారత జట్టు 47 పరుగులకు నాలుగు వికెట్లు కోల్పోయిన తరువాత భారత దేశం ఈ మ్యాచులో ఓడిపోవచ్చునని అనుకున్న తరుణంలో విజేత పటేల్, ఎకనాథ్ సోల్కార్, దిలీప్‌లో గంటకుపైగా నిలిచిన వెంకట రాఘవన్, పెస్సూ సీరీస్‌లో అనుపమం లేని ఆల్ రౌండర్ రాకేష్ టాండన్ అద్భుతంగా ఆడినందువలన "డ్రా"గా ముగిసినది. ఈ సలహాగురికి నా అభినందనలు.

దివిసీమలో వరదల సమయంలో ఎడతెగని వర్షాలవల్ల ఇతర ప్రాంతాలలో నేను పాల్గొనలేకపోయాను. ఈ సమయంలో ఆంధ్రదేశం ప్రజలు ఎంతగానో సహకరించారు. ఈ సందర్భ

## బొంబాయిలో దారుణహత్య

బొంబాయి డిసెంబర్ 4— ఇంటింటికి వెళ్ళి బట్టలూడి పోట్లాడు అమ్ముకొనే వ్యక్తిని పిల్లలను ఎత్తుకొనిపోయేవాడ్గా అనుమానించి ఆంధ్రయ్య నాయర్ అనే వ్యక్తిని కొట్టారంటాడు నగరంలో ముగ్గురు కొట్టి చంపినట్లు వార్తలు ప్రకటించాయి.

ఆంధ్రయ్య నాయర్ అనే కర్ర తో, కెట్టాలతో కొట్టారని అతను అన్న మాటలో పరణించాడు పోలీసులు వివరించారు.

ముగ్గురిలో ఇద్దరిని అరెస్టుచేశారు. మూడవ వ్యక్తి ఎవరో తెలియవలసి వున్నాడు

## విపణివీధి

### వెండి, బంగారం ధరలు

| | |
|---|---|
| బొంబాయి, డిసెంబరు 5— | |
| బంగారం స్టాండర్డ్ | 510-50 |
| వెండి (.999) | 1,140-00 |
| (.916) | 1,130-00 |
| మద్రాసు, డిసెంబరు 5— | |
| బంగారంస్టాండర్డు పదిగ్రాములు | 565-00 |
| వెండి కిలో | 1,185-00 |
| పదిగ్రాములు | 11-95 |

### చక్కెర

| | |
|---|---|
| మద్రాసు, డిసెంబరు 5— | |
| వంద కిలోల బస్తా | 403-00 |
| | 407-00 |

### అపరాలు

| | |
|---|---|
| విజయవాడ, డిసెంబరు 5— | |
| మినుములు క్వింటాల్ | 190-00 |
| పెసలు | 220-00 |
| పెసలు | 180-00 |
| కందులు | 160-00 |
| తనియాలు | 515-00 |

### ధాన్యం

| | |
|---|---|
| సమారి | 110-00 |
| అక్కుమ్ము | 86-00 |
| నియ్యం సమారి | 190-00 |
| అక్కుమ్ము | 160-00 |
| గుడివాడ, డిసెంబరు 5— | |
| సమారి ధాన్యం | 100-00 |
| అక్కుమ్ము | 84-00 |

### బెల్లం

| | |
|---|---|
| అనకాపల్లిలో ఒకటవరకం | 156-00 |
| మూడవరకం | 138-50 |

### నూనె

| | |
|---|---|
| పేడుతైనగ నూనె | 595-00 |


శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

వెంకటరాయపురం, తణుకు

### షేర్ హోల్డర్లకు నోటీసు

దిగువ తెలియపర్చబడిన అంశములు పరిశీలించి ఆమోదించుటకు శ్రీ అక్కమాంబ టెక్స్‌టైల్స్ లిమిటెడ్ యొక్క 21 వ వార్షిక సర్వసభ్య సమావేశము 30 డిసెంబరు 1975 నేడి మంగళవారం మధ్యాహ్నం 3-00 గంటలకు తణుకు వెంకటరాయపురంలోని కంపెనీ యొక్క రిజిస్టర్డు కార్యాలయమునందు జరుగనవి ఇందుమూలముగా తెలియపర్చబడినది.

1. డైరెక్టర్ల రిపోర్టు మరియు ఆడిట్ చేయబడిన బ్యాలన్స్ షీటు మరియు 30-6-75 నేడీలో అంతమయ్యే సంవత్సరానికి లాభనష్టముల అకౌంట్ స్వీకరించి, పరిశీలించి ఆమోదించుట
2. రొటేషన్ ద్వారా రిటైరు అయ్యే శ్రీ ఆర్. ఎతిరాజులు స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట. అయితే శ్రీ ఆర్. ఎతిరాజులు తిరిగి డైరెక్టరుగా ఎన్నుకయ్యేందుకు అర్హులై వున్నారు.
3. రొటేషన్ ద్వారా రిటైరు అయ్యే శ్రీ పి. నరేంద్రనాథ్‌చౌదరి స్థానే ఒక డైరెక్టరును ఎన్నుకొనుట. అయితే శ్రీ పి. నరేంద్రనాథ్‌చౌదరి తిరిగి డైరెక్టరుగా ఎన్నుకయ్యేందుకు అర్హులై వున్నారు.
4. 1975—76 సంవత్సరానికి అడిటర్లను నియమించి వారి రెమ్యూనరేషన్ నిర్ణయించుట. రిటైరు అవుతున్న ఆడిటర్లు మెస్సర్స్ బ్రహ్మయ్య & కంపెనీ. విజయవాడ వారు తిరిగి నియామకమునకు అర్హులై వున్నారు

(బోర్డు ఆఫ్ డైరెక్టర్లయొక్క ఉత్తర్వుల మేరకు)

వారి శ్రీఅక్కమాంబ టెక్స్‌టైల్స్ లిమిటెడ్,

సం॥ ఎం. హరిశ్చంద్రప్రసాద్,
మేనేజింగ్ డైరెక్టరు

వెంకటరాయపురం
తణుకు
తేదీ. 26-11-1975


నోటు: 1) కంపెనీయొక్క పుస్తకాలు యొక్క రిజిస్టరు 24-12-1975 నుండి 30-12-1975 వరకు (రెండు రోజులు కలుపుకొని) మూసివేయబడును.

2) షేరుహోల్డరు తమ చిరునామాలో మార్పు లేదా వారసత్వం వున్నదో కంపెనీకి తెలియపర్చవలసినదిగా కోరడమైనది.

3) సమావేశమునకు హాజరు అయి ఓటు చేయుటకు అర్హులైన ప్రతి సభ్యుడైనవారు తనకు బదులుగా హాజరు అయ్యేందుకు మరియు ఓటు చేసేందుకు ప్రాక్సీని నియమించుకొనవచ్చును. ప్రాక్సీ పత్రము బాగా వచ్చుటకు సమయము లేదు.

## క్రీడాభిరామం

### ఇంటర్ యూనివర్శిటీ టెన్నిస్ పోటీలు

#### జివాజీ యూనివర్శిటీ క్వార్టర్ ఫైనల్స్ చేరిక

గ్వాలియర్ డిసెంబరు 4— ఇంటర్ యూనివర్శిటీ దక్షిణ మండలం టెన్నిస్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి జివాజీ యూనివర్శిటీ ప్రవేశించింది

ఇక్కడ కర్ణాటక యూనివర్శిటీ కాంపస్‌లో జరుగుతున్న టెన్నిస్ పోటీలో జివాజీ యూనివర్శిటీ అన్నామలై యూనివర్శిటీని 3-0 స్కోరుతో ఓడించింది.

### ఆలిండియా హాకీ టోర్నమెంట్స్

బెంగుళూరు, డిసెంబరు 4— ఇక్కడ జరుగుతున్న అంబేద్కర్ మెమోరియల్ ఆలిండియా హాకీ బాల్ గోల్డ్ కప్ టోర్నమెంట్‌లో జాతీయ చాంపియన్స్ అయిన బిహార్ జట్టు మహారాష్ట్ర మరియు 'ఎ' గ్రూపులో ఓడించింది.

బిహార్ జట్టు 38 గోల్సు చేయగా మహారాష్ట్ర ఒక్కటికూడా చేయలేదు. దాదాపుగా ప్రతి రెండు నిముషాలకు ఒక గోలు వంతున చేసి బిహార్ విజయం సాధించింది.

### నాగపూర్‌లో మహిళల ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం

లక్నో, డిసెంబరు 4— సెంట్రల్ జోన్ మహిళల ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం ఈ నెల 10వ తేదీ నుంచి నాగపూర్‌లో ఏర్పాటవుతుందని అఖిలభారత మహిళల ఫుట్‌బాల్ సమాఖ్య గౌరవ కార్యదర్శి సర్దార్ రజాజీత్ తెలిపారు.

### మహిళల జాతీయ హాకీ పోటీలు జనవరికి వాయిదా

జైపూర్, డిసెంబరు 4— ఈ నెల 9వ తేదీ నుంచి గోవాలో జరుగవలసి వున్న 29 వ జాతీయ మహిళల హాకీ చాంపియన్ షిప్ పోటీలు 1976 జనవరి 14 నుంచి 26 వరకు వాయిదా పడినాయి.

### డ్యాడ్ మింటన్ థామస్ కప్ ఆసియా ఫైనల్స్

గోరఖ్‌పూర్, డిసెంబరు 4— ఇండియా, మలేసియాల మధ్య జరుగవలసిన థామస్ కప్ ఆసియా ఫైనల్స్ పోటీకి స్థల నిర్ణయం ఇంకా జరుగలేదని ఇండియన్ బ్యాడ్‌మింటన్ సెలక్షన్ కమిటీ చైర్మన్ నజీర్ అహ్మద్ విన్నవించారు. ఇక్కడ ప్రకటించారు.

### సుబ్రతో ముఖర్జీ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్

న్యూఢిల్లీ, డిసెంబరు 4— ఇక్కడ జరుగుతున్న సుబ్రతో ముఖర్జీ ఫుట్‌బాల్ టోర్నమెంట్స్ మొదటిరౌండ్ మ్యాచ్‌లో నాగాల్యాండ్ జట్టులోని సెంటర్ ఫార్వర్డ్ జామిర్ హుడ్ ట్రిక్ చేశాడు.

అందులో జట్టు ఒక గోలు చేసింది.

### రామనాథ్ పార్కర్‌కు మహారాష్ట్ర అవార్డు

నాగపూర్, డిసెంబరు 4— క్రీడాకారుడు రామనాథ్ పార్కర్ ప్రముఖ బ్యాడ్‌మింటన్ క్రీడాకారిణి కుమారి సుజాతా జైన్ ఈ సంవత్సరం పత్రికల స్టేట్ అవార్డును పొందారు.

ప్రతి సంవత్సరం మహారాష్ట్ర ప్రభుత్వం 18 మంది క్రీడాకారులకు అవార్డులు ఇస్తుంది.

### సి. కె. నాయుడు ట్రోఫీ

కలకత్తా డిసెంబరు 4— ఇక్కడ జరుగుతున్న సి. కె. నాయుడు ట్రోఫీ పోటీలో దక్షిణ మండలం జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో తూర్పు మండలం జట్టులో మొదటి ఇన్నింగ్స్ లక్ష్యం పరిశంగా వచ్చిన మండలంతో నెమ్మైనల్స్ ఆడే అర్హత సంపాదించింది.

### ఫుట్‌బాల్ నేషనల్స్

హైదరాబాద్, డిసెంబరు 4— కాకినాడలో జరిగే 32వ నేషనల్ ఫుట్‌బాల్ పోటీలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్టుకు హైదరాబాద్‌లోని స్టేట్ బ్యాంకికి చెందిన రామమోహన్ నాయకత్వం వహిస్తారు.

11వ నేడీన ఆంధ్రప్రదేశ్ జట్టు నాగాల్యాండ్‌పై మొదటి మ్యాచ్ ఆడుతుంది.

## తిరుపతి లాడ్జిలో యువతీయువకుల ఆత్మహత్య

(లాడ్జింగ్‌లో వివరాలు)

తిరుపతి, డిసెంబరు 4— హైదరాబాదు చందిన మూర్తి (24) అనే యువకుడు, అనంతలక్ష్మి (16) అనే యువతి ఇద్దరు ఇక్కడ ఒక లాడ్జిలో ఆత్మహత్య చేసుకొన్నట్లు కనుగొన్నారు. వారిద్దరూ ఉరి పోసుకుని తనిపోయి పట్టు చెప్పబడుతున్నది.

వీరిద్దరూ ఇద్దరు పోయిన వారని, వివాహం చేసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడికి వచ్చారని తెలియవచ్చింది. తమ ఆత్మహత్య చేసుకొనబోతున్నట్లు వారిద్దరూ తమ తల్లిదండ్రులకు ఉత్తరం వ్రాసినట్లు తెలుస్తున్నది.

### హరియానాలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టే అవకాశం: రష్యా అనుకూల

హిసార్, డిసెంబరు 4—హరియానాలో ఎనిమిది రోజుల రూపాయల పెట్టుబడితో కాంగ్రెస్ రోజా హ్యూస్టరీని కూలదోసేందుకు పన్నిన పథకాలు వెలుగులోకివచ్చాయి. రాష్ట్రపతి పాలనను విధించుకోవచ్చును. కాగా ప్రత్యేక పథకాలు కానవచ్చడం లేదు.

## ఆంధ్ర యూనివర్శిటీ ఎం.ఎ. ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 4— ఆంధ్ర యూనివర్శిటీ క్రింద ఇటీలో నిర్వహించిన ఎం.ఎ. ఫైనల్ పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల పరీక్షాలను దిగువ ఇస్తున్నాము:

### ఎం.ఏ. ఫైనల్

#### తెలుగు లాంగ్వేజి, లిటరేచర్ (నాన్ సెమెస్టర్)

ఫస్టుక్లాస్: 1102 93 04 05 08 09 200 2091 సంచి 98 100 01 03 04 08 10 13 14 15 16 18 19 20 21 23 24 26 28 29 32 35 34 35 36 37 39 45 46 48 79 88 3484 85 87 88 89 90 91 92 94 96 97 98 99 500 01 02 03 04 05 06 07 11 13 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 559.

సెకండ్ క్లాస్: 1197 201 204 206 207 208 209 211 212 2099 102 105 106 107 111 112 117 122 125 127 130 131 138 140 143 147 151 154 67 68 72 73 76 78 80 81 83 88-ఎ 90 94 95 96 97 3483 486 93 95 509 10 12 514 528 529 536 544 551 553 554 555 556 563 564 567 571 578 580 581 582 583 589 590 592 595 608 608 609 610 611 613 614 615 616 617 619.

థర్డ్‌క్లాస్: 1202 210 213 214 2141 144 149 153 155 157 158 159 160 161 162 164 166 169 171 174 175 182 184 185 186 187 192 193 3530 532 533 535 545 547 548 549 550 557 558 60 61 62 66 68 69 70 72 73 75 76 77 79 84 86 87 88 91 93 96 97 98 99 600 01 03 04 12 18 20 21 25

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షాలను తర్వాత ప్రకటిస్తారు.

1173 79 80 81 సంచి 86 88 90 2073 74 సంచి 83 109 3464 సంచి 69 73 74 75 76 77 78 80 508 31

### ఎం. ఏ. ఫైనల్

#### సోషల్‌వర్క్ (నాన్—సెమెస్టర్)

ఫస్ట్ క్లాస్: 1254 64 65

సెకండ్ క్లాస్: 1256 60 62 63

థర్డ్ క్లాస్: లేదు.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షాలను తర్వాత ప్రకటిస్తారు: 1242 43 44 45 46 48 49 50 51 52 53 55 61 66

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల పరీక్షాలను నిలిపివేశారు: 1247 57 58 59

### ఉస్మానియా సప్లిమెంటరీ బి. ఎస్‌సి. పరీక్షలు

#### ఈ నెల 10 నుంచి ప్రారంభం

హైదరాబాద్, డిసెంబరు 4— ఉస్మానియా విశ్వవిద్యాలయం సప్లిమెంటరీ బి.ఎస్‌సి; పరీక్షలు ఈ నెల 10వ తేదీ నుంచి అయా కళాశాలలో జరుగుతాయని ఆ విశ్వవిద్యాలయం కాలాశాల పరీక్షల విభాగం విన్న ఒక ప్రకటన చేసింది.

## ఆకాశవాణి

శనివారం, డిసెంబరు 6

### విజయవాడ

ఉ॥ 8-25 పాలపిట్ట: చివి—ఆత్మకథ: డాక్టరు పి.వి. రామారావు కృష్ణలంకబాల శ్రోతల సంఘం సమర్పించు కదంబ కార్యక్రమం. మ॥ 11-45 చిత్రకరం గిజి. 12-40 పి డిబ్ల్యు.డి. కార్మికసంఘం సమర్పించు కదంబ కార్యక్రమం. 1-20 కల్పలత 2-10 పద్మావతీ పరిణయం: వీణ. సా॥6-30 దేవుడు—దయ్యం: నాటిక సమర్పణ: అభినయ భారతి, ఏలూరు. నిర్వహణ: అనుసమిల్లి చంద్రశేఖర్. 7.15 పశువులకు పాలివ్వండి అహారం అవసరమా: చర్చ. 8-05 లలితసంగీతం: ఎం. వీరయ్య. 8 15 జేనస్ సాహిత్య కథానిక, నటుడు: ఇబ్రహీం అలీఖాన్. 9-15 ఇక తెల్లబారదు: నాటిక. రచన: పి రంగనాథ్.

### హైదరాబాద్—ఎ

మ॥ 2-30 బాలానందం. సా॥ 5-30 నెకండరీ పాఠశాలల ఉపాధ్యాయులకు. 7-15 మధ్యమ సేద్యం ఎల్లప్పుడు లాభమే—పరిశీలనం. 8-00 ఓడుకోలిన పాటలు. 9-30 హరివనాచ చారానియా: వేణువు 10-45 టీమ్‌నేస్ జోషి: గానం.

### హైదరాబాద్—బి

ఉ॥ 9-00 ఇంగారిబాయి: గానం. సా॥ 8-25 ఫ్లూగెబెవంగీత్: పి. చెనర్జీ, హెచ్. భరద్వాజ్ బృందం—బృందగానం. కాంతా పద్మనాభ, సుజాతాతత్రవర్తి, ఎస్. నియాజి, ఎస్. డుపేరి.

యువవాణి: ఉ॥ 7-05 లలితసంగీతం: మురళీమోహన్. 7-20 విశ్వవిద్యాలయ విద్యార్థులకు. 7.50 చిరస్మరణీయులు—కవితలు: జి. వి. రత్నకుమార్. వి కిరణ్ కుమార్ స్కెచ్. సా॥ 7-05 జ్యోతి: నాటిక. సమర్పణ: సుధాప్రవంతి అసోసియేషన్.

### విశాఖపట్టణం

మ॥ 1-30 కె. వరహాలు: గానం. సా॥ 8.00 చిత్రాలారి. 9-30 రేడియో సంగీత సమ్మేళనం.

### కడప

ఉ॥ 7-45 ఎం. బాలమురళీకృష్ణ: గానం. మ॥ 1-10 చిత్రజగతు. సా॥ 6-30 అంబేద్కర్—రూపకం. సమర్పణ: డా. ఎ. నరసింహం. 7-15 చీరి. నిమ్మ లోటల్లో ఎరువుల వాడకం—వ్యవసాయంలో నా అనుభవం: నాగిరెడ్డితో పరిచయం. 8-00 శ్రోతలకోసం పాటలు.

### మద్రాస్—ఎ

సా॥ 8-00 ఆనంద బాలసుబ్రహ్మణ్యం: గానం. వి. త్యాగరాజన్: వయలిన్. ఎస్. రామసుబ్రహ్మణ్యం: మృదంగం. 8-45 నూకల చిన సత్యనారాయణ: గానం.

## డిప్యూటి డైరెక్టరుగా ఛండారు పర్వతాలరావు పదవీ స్వీకారం

విశాఖపట్నం, డిసెంబరు 4—ప్రమోషన్‌మీద విజయవాడనుంచి ఇక్కడకు బదిలీఅయిన శ్రీ ఛండారు పర్వతాలరావు మొన్న ఇక్కడ సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టరుగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ పదవిని ఇక్కడ కొత్తగా ఏర్పాటుచేశారు. శ్రీకాకుళంనుంచి కృష్ణా జిల్లావరకు అయిదు జిల్లాలకు ఈ కార్యాలయం బాధ్యతలు విస్తరించి పుంటాయి.

## ఆహార ధాన్యాల ధరలు పడిపోకుండా చర్యలు

### శ్రీ జగ్‌జీవన్‌రామ్ హామీ: ఉల్లిపాయల ధర పెరుగుదలకు అక్రమనిల్వలే కారణమనివ్యాఖ్య

పాట్నా, డిసెంబరు 4— పాట్నాలో పెంట్ ధరకంటె తక్కువ స్థాయికి ఆహార ధాన్యాల ధరలు పడి పోకుండా ప్రభుత్వం తగ్గ చర్యలు తీసుకొనగలదని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటించారు.

అయన మొన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ దేశంలోని పెక్కు ప్రాంతాలలో ఉల్లిపాయల ధరలు విపరీతంగా పెరిగిపోవడాన్ని ప్రస్తావిస్తూ రైతులు పరకటు పాడవడం దీనికి కారణమని అన్నారు.

పెద్దఎత్తున రవాణా ఏర్పాటు చేయడంవల్లనే ఉల్లిపాయల ధరలు పెరిగినన్న ఆరోపణను శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఖండించారు.

దేశంలో మొత్తంమీద పంటల పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ ఈ సంవత్సరం మొదటి పంట, రెండవ పంట దిగుబడి 11 కోట్ల 40 లక్షల టన్నుల మేరకు వుంటుందని, ఇది దేశ అవసరాలకు సరిపోగలదని, నిల్వలకు కొంత మేరకు దిగుమతులు అవసరమని అయన పేర్కొన్నారు.

### గుజరాత్‌లో అణు విద్యుత్ కేంద్రం

#### అణుశక్తి సంస్థ కమిటీ నిర్ణయం

వండీపూర్, డిసెంబరు 4— రాబోయే అణువిద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పడానికి భారత అణుశక్తి సంస్థల నిర్ణాయకసంఘం గుజరాత్‌ను ఎన్నిక చేసినట్లు గుజరాత్ పరిశ్రమల శాఖ మంత్రి ఛైనారభాయ్ కంట్రాక్టర్ ప్రకటించారు.

అయన నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, కమిటీ తన నివేదికను కేంద్రానికి ఇదివరకే సమర్పించింది. ప్రభుత్వం నివేదికను పరిశీలిస్తున్నదని అన్నారు.

### సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో నలుగురి మరణం

గుంటూరు, డిసెంబరు 4— నెడుమాలూరులో గతఅదివారం ఒక సిమెంటు ఫ్యాక్టరీలో ఒక స్టీలు సహా నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఇక్కడి ఆసుపత్రిలో వారు మరణించారు.

పడిగాపున్న సిమెంటు గుండు పడి పడిన కారణంగా లుడ్డిదు స్టీలతో సహా మొత్తం అయిదుగురు వ్యక్తులు గాయపడ్డారని పోలీసులు చెప్పారు.


ఎల్లోరా మాధురి
2 బ్యాండ్ల ట్రాన్సిస్టరు ధర
గ్యారంటీగల నాణ్యమైనతయారీ
రు. 121/-
కెప్టిమ్ యునైటెడ్ ఎలక్ట్రానిక్స్
ప్రకాశంరోడ్ విజయవాడ-2.
ఫోన్: 77823.

— అధరైజ్డు డీలర్లు —

గుంటూరు — శ్రీనివాసా ఎలక్ట్రానిక్స్, మునిసిపల్ ఆఫీసు ఎదురుగా
రేపల్లె — అమరా సుబ్బారావు
తెనాలి — ఉదయశంకర్ ఏజెన్సీస్, గాంధీ చౌకు
భట్టిప్రోలు — స్వామి ఎలక్ట్రికల్ స్టోర్సు
పొన్నూరు — విశ్వేశ్వర ఎలక్ట్రికల్స్
ఒంగోలు — మోడర్న్ రేడియో హౌసు
చిలకలూరిపేట — శ్రీనివాస ఎలక్ట్రానిక్స్
కావలి — దాదా రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్






ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక చదవండి


## వర్గీకృత ప్రకటనలు

### ప్రకటన

ఇందు మూలముగా సర్వసాధారణ వ్యాపారస్తులకు తెలియచేయడం ఏమనగా—మే మము 16-11-75నాడు ఏ బెంటు సమర్పించుటకు నిర్ణయించి తగు ఏర్పాటుచేయనైనది. కాని సదరు యజమాని వేరే వసులవల్ల అ సరియైన సమయానికి హాజరుకాలేక పోవటమువల్ల ఆనాటి కార్యక్రమం తిరిగి 5-12-75 నాటికి నిర్ణయమైనది. కాపున తెలియపరచుచున్నాము. కిసాన్ నగర్ (నిజామాబాద్ జిల్లా)లో కూడా మా బ్రాంచి ప్రారంభించుచున్నాము 10-30 గంటలకు.

ఇట్లు,
అంజనా ట్రాన్స్‌పోర్టు (రిజిస్టర్డు)
పీల్‌ఖాన్, హైదరాబాద్-12

### కేసాల్యాషన్

అడిరహం [పిపి పటేల్]
మండపేట, తూ॥గో॥జిల్లా.

—: కేసాల్యాషన్‌లోని పదములు :—

1. దనశ్రీ 2. జయవిజయ. 3. కల్పన. 4. లక్ష్మి. 5. రోజారమణి. 6. జయ. 7. జయప్రద. 8. భారతి.

—: విజేతల పేర్లు :—

* అందరికన్నా ముందు అల్‌కరెక్టు అన్నారు పంపినవారు—శ్రీ డి. నాగభూషణరావు—పెంగుటాడు.

* అల్‌కరెక్టు బహుమతి సొమ్ము రు. 30,000లు ఈక్రింది 13 గ్రుడ్డుపంచు కొనగా ఒక్కొక్కరికి రు. 2,307-69 పైసలు వచ్చినవి.

1. శ్రీ ఎం. వెంకటేశ్వర్లు—పెదనందిపల్లి, 2. శ్రీ పి.హెచ్. దామోదరరావు—అర్జునపూర్, 3. శ్రీ పి. శివరామప్రసాద్—కందుకూరు. 4. శ్రీమతి పి. రత్నకుమారి—హైదరాబాదు. 5. టి. మహేశ్వరరావు—పోలవరం. 6. కుమారి. టి. శారద—బొంబాయి. 7. కుమారి. పి. బాలామణి—పసిపేదల. 8. శ్రీమతి ఎం. వి. సుధాలక్ష్మి—చీరాల. 9. శ్రీ డి. కోదండపాణి—తిరువతి. 10 శ్రీ కె. వాగీశానందం—పిడుగురాళ్ళ. 11. కుమారి. కె. వరలక్ష్మి—సికింద్రాబాదు. 12. కుమారి. డి. కమలకుమారి—ఖమ్మం. 13 శ్రీమతి పై. కళ్యాణి—వరంగల్.

ఒక తప్పు బహుమతి సొమ్ము రూ.7,000 లు 432 మంది పంచుకొనగా ఒక్కొక్కరికి రూ. 14-52 పైసలు వచ్చినవి.

రెండు తప్పుల బహుమతి సొమ్ము రూ. 5000లు 714 మంది పంచుకొనగా ఒక్కొక్కరికి రూ. 6-93 పైసలు వచ్చినవి.

మూడు తప్పుల బహుమతి సొమ్ము రూ. 3000 లు 1837 మంది పంచుకొనగా ఒక్కొక్కరికి రూ. 1-63 పైసలు వచ్చినవి.

N.B. (1) అల్ కరెక్టు, మరియు రెండు తప్పుల విజేతలకు బహుమతి సొమ్ము తే. 10-12-75 న T.M.O. ద్వారా పంపబడును.

(2) 1 2 3 తప్పుల బహుమతి పొందిన విజేతలకు బహుమతి సొమ్ము 10-12-75 అనంతరం "కోడ్ ఓనర్" ద్వారా పంపబడును. అని మా అదుపని పోటీలో ఎంట్రీలుగా వినియోగించుకొన్న పద్యము. కృతజ్ఞతలు—భారతదేశంలోని మారుమూల గ్రామాల నుండి వేలాది ఎంట్రీలు పంపి మా ప్రోత్సాహిస్తు విజయం చేసినందుకు మా పోటీదారులు. అని మనులకు మా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు. విజేతలందరికీ మా హార్దిక అభినందనములు మరి పన్న పోటీలో ఇంకనూ, అధిక సంఖ్యలు పాల్గొని ఇంకా పెద్దమొత్తాన్ని గెలుచుకొనుటకు ప్రయత్నం చేస్తారని మా ఆశంసలు

ముఖ్య గమనిక: కేసాల్యాషన్ పంపించు పైనుండి కీ ఒక్కటి మాత్రమే.



# పాకిస్తాన్‌చే భారీ ఎత్తున ఆయుధాల సేకరణ

## మన పశ్చిమ సరిహద్దులలో పరిస్థితి పూర్తిగా గ్రహించామని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 3— పశ్చిమపరిహద్దులలో పరిస్థితి ప్రమాదకరంగా విషమించినదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ అన్నారు.

రక్షణ మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ సలహాసంఘం సభ్యులు మన దేశ పశ్చిమ సరిహద్దులలో భారీఎత్తున ఆయుధాల సమీకరణపట్ల ఆందోళన వ్యక్తంచేయగా, ప్రధాని పైవిధంగా అన్నారు.

రక్షణ శాఖను చేపట్టిన తర్వాత తొలి పార్లిగా ఈ సలహాసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, బంగ్లాదేశ్‌లోని పరిస్థితిని ప్రభుత్వం శ్రద్ధగా గమనిస్తున్నదని ఆమె అన్నారు.

బంగ్లాదేశ్‌లోని ఇటీవలి సంఘటనలను, ప్రస్తుత పరిస్థితిని ప్రధాని సభ్యులకు వివరించారు.

గత నెల 28 వరకు జరిగిన హత్యాకాండలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ జాతీయ హైకమిషనర్ శ్రీ సమర్ సేన్ క్రమంగా కోలుకొంటున్నారని, ఆయనకు ప్రమాదంలేదని ప్రధాని అన్నారు.

ఢాకాలోనే వుండాలని శ్రీ సమర్ సేన్ కోరుకుంటున్నారని సభ్యులు ప్రశంసించారు.

జాతీయదినవనానికి సరి రీతులలో మాజీ రక్షణ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ చేసిన సేవను శ్రీమతి గాంధి ప్రశంసించారు.

ఆయుధాల కర్మాగారాలను ఆధునికం చేయడానికి సంబంధించిన వివరాలను రక్షణ సామగ్రి ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ రామనివాస్ మిర్ధా వివరించారు.

బొంబాయిలోని సెవారిలో డాక్‌యార్డ్ అభివృద్ధిని ఆయన వివరించారు.

సైనిక బలాల వ్యవహారాల నిర్వహణలో హింసకు ప్రవేశపెట్టడంలో సాధించిన పురోగతిని ఆయన తెలిపారు.

డెప్పీస్ సైనికులమధ్యకాని దాడులేవీ, ఉత్తర సరిహద్దులలో ఏర్పడుట భారత సైనికులను తంపిన ఉదంతాన్ని సమావేశం తర్జించింది.

పాకిస్తాన్ ఆయుధ సేకరణలను కొందరు సభ్యులు ప్రస్తావించి, జెట్ ఫైటర్ విమానాల ఉత్పత్తికి మూడు ఫ్యాక్టరీల స్థాపనకు ఫ్రాన్స్‌తో పాకిస్తాన్ ఒప్పందం కుదుర్చుకొన్నదన్న విషయం ఉదహరించారు. పాకిస్తాన్ రెండు వాల్కలలోనూ మాట్లాడుతున్నదని, సిమ్లా ఒప్పందానికి కట్టుబడి ఉంటామని ఒకవైపున చెబుతూ, మరొకవైపున ఆధునిక ఆయుధాలను కొనుగోలు చేస్తున్నదని సభ్యులు అన్నారు.

"అతివాద, మితవాద శక్తుల వింత కూటమి"

"అత్యంత మితవాదులు, వామపక్షదుస్సాహసవాదుల వింత కూటమి" ఏర్పడినదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు విశాఖపానికి వచ్చిన "సాసిస్టు వ్యతిరేక మహాపర్వ" విదేశీ ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. అర్థికాభివృద్ధి ద్వారా మాత్రమే ప్రజల జీవన ప్రమాణాల అభివృద్ధి సాధ్యమని ఆమె అన్నారు.

శతాబ్దాల తరబడిగా ఉంటూ వచ్చిన దారిద్ర్యాన్ని వెంటనే నిర్మూలించజాలమని ఆమె అన్నారు. 'మా స్వతంత్ర విధానం' నమ్మని కొన్ని విదేశశక్తులు ఒత్తిడికి దేశం గురికావుతున్నదని ఆమె అన్నారు.

# లావోస్‌లో రాజరికానికి ఉద్వాసన

లండన్, డిసెంబర్ 3— లావోస్‌లో 700 సంవత్సరాలు సాగిన రాజరిక పాలనకు ఉద్వాసనచెప్పి, "లావోస్ ప్రజాతంత్ర రిపబ్లిక్" అవతరించినదని వియన్‌టియన్ రేడియో నేడు ప్రకటించింది.

78 సంవత్సరాల వయోవృద్ధుడైన లావోస్ రాజు సవాంగ్ వథన్నా సింహాసనాన్ని పరిత్యజించాలని ఆ ప్రకటన పేర్కొన్నది.

లావోస్ ప్రజా ప్రతినిధులు రెండు రోజుల సమావేశం అనంతరం ఆయన ఆ నిర్ణయానికి వచ్చినట్లు ఆ ప్రకటన వివరించింది.

రాజరికాన్ని రద్దుచేయాలని, లావోస్‌ను ప్రజాతంత్ర పబ్లిక్‌గా ప్రకటించాలని, రిపబ్లిక్‌కు అధ్యక్షుడిని ఎంపిక చేసుకోవాలని ఆ సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయం గైకొన్నది.

కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించలేదు.

# నకిలీ రమ్ తయారు చేసే ముఠా ఢిల్లీలో అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 3— నకిలీరమ్ (మద్యం) తయారుచేసే ముఠాను ఢిల్లీ పోలీసులు కనుగొన్నారు. ఆ ముఠాలో ఇద్దరు ప్రభుత్వోద్యోగులు, మరిముగ్గురు వున్నారు. వారందరిని నిన్న రాత్రి అరెస్టు చేశారు.

ఆర్మీ క్యాంటీన్ గుర్తులుగల 34 సీసాలను వారినుంచి స్వాధీనం చేసుకొనినట్లు నకిలీ రమ్ తయారుచేయడానికి ఉపయోగించే రంగు, ఎస్సెన్సులు తదితర రసాయనాలను పట్టుకొనినట్లు పేర్కొన్నారు.

సీసాలపై లేబిల్స్‌ను ముద్రించిన పెక్కు ప్రదేశాలపై దాడులు జరిపారు. ఒక వ్యక్తి వద్దనుండి మరొకరికి అందజేస్తూ వుండగా పట్టుబడడంలో మోసం బయటపడింది.

అరెస్టు అయిన ఉద్యోగులలో ఒకరు హోంశాఖలో గుమస్తా, మరొక వ్యక్తి రక్షణశాఖలో గుమస్తా.

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమిలసభ ద్యాంకి ప్రధానాధికారి శ్రీ బి. రత్నసభాపతి అభినందన సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు. అసెంబ్లీ స్పీకర్ శ్రీ రేపాల దశరథరామిరెడ్డిని కూడా చిత్రంలో చూడవచ్చు

# ఆర్థిక, సాంఘిక సమస్యలను పరిష్కరించే రీతిలో విద్యావిధానం

## వ్యక్తి ఆర్థిక అవసరాలు, ఉద్యోగావకాశాలకు తగినట్టుగా ఉండాలని ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3— దేశ ఆర్థిక, సాంఘిక సమస్యలను పరిష్కరించే విధంగా ఉన్నత విద్యావిధానం వుండాలని, వ్యక్తి ఆర్థిక అవసరాలు, ఉద్యోగావకాశాలు తీర్చేవిధంగా వుండాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు అభిప్రాయం వెలిబుచ్చారు.

అఖిల భారత విద్యావిషయక సంఘాల సమన్వయ ఆధ్వర్యాన ఇక్కడ గతమూడు రోజులుగా జరుగుతున్న విద్యార్థి విషయక జాతీయ సదస్సు ముగింపు సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు.

సభకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ కె. పద్మనాభ సందమూర్తి అధ్యక్షతవహించారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ, విద్యారంగంలో మేధావులైన వారు, ప్రస్తు విద్యావిధానంలో ఈ పద్ధతిలోనమార్పులు తీసుకురావడానికి తీవ్రంగా ఆలోచించాలని విజ్ఞప్తిచేశారు.

ప్రస్తుతం దేశంలోని మేధావులైనవారు ప్రభుత్వాధినేతలు, ప్రయోజనాత్మకమైన, అర్థవంతమైన విద్యా విధానం అవసరంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని శ్రీ వెంగళరావు పేర్కొంటూ, విద్యారంగాన్ని నిర్లక్ష్యంచేస్తున్నారన్న అపోహ కలిగించుకోవడం తగదని, రాష్ట్ర ప్రభుత్వం తన ఆదాయంలో అధిక భాగం, సంవత్సరానికే 11 కోట్ల రూపాయలు విద్యారంగానికి వెచ్చిస్తున్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

విద్యా రంగానికి ఇంత డబ్బు వెచ్చించినా ఆశించిన ఫలితాలు రాకపోవడంలేదనే తన విచారం అని ముఖ్యమంత్రి అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తి ప్రసంగిస్తూ విద్యారంగంలో సాధించిన పురోగమనాలు కంటే, సృష్టించిన సమస్యలే అధికంగా ఉన్నాయని అభిప్రాయం వెలిబుచ్చారు.

ప్రస్తుత సమాజానికి అనువైన విద్యావిధానాన్ని పునర్నిర్మాణం చేయడంలో తమ సదస్సు ప్రయత్నం చేసినప్పుడు అభిప్రాయం అయిన వ్యక్తంచేశారు.

విద్యారంగానికి పెద్దమొత్తం కేటాయించి, అక్షర సంస్థలలో ఎట్టభ్రష్టులను నిర్ధంచేసిన ఫలితాలు మాత్రం విచారజనకంగా వున్నాయని, విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్నాయని శ్రీ సచ్చిదానందమూర్తి పేర్కొంటూ, విద్యారంగంలో త్వరలో సంక్షోభం వచ్చే సూచనలు వున్నాయని హెచ్చరిక చేశారు.

పశ్చిమ విద్యాలయాలు నిరుద్యోగులకు "వెయిటింగ్ రూమ్స్" లాగా మారుతున్నాయని ఆయన అన్నారు.

ప్రస్తుత విద్యా సౌకర్యాలను శ్రీ సచ్చిదానందమూర్తి ప్రస్తావిస్తూ, అవి అత్యధిక భాగం ఉన్నత తరగతులవారికే లభ్యమవుతున్నాయని, గ్రామీణ ప్రాంతంలోనివారికి, పేదలకు నామకరకమైన సౌకర్యాలు మాత్రమే లభ్యం అవుతున్నాయని అంటూ, దీనిని త్వరగా అరికట్టాలని అన్నారు.

ప్రస్తుత ఉన్నతవిద్య కేవలం గుమాస్తాలను తయారుచేసేందుకే పనికివస్తున్నదని విమర్శించారు. ప్రాంతీయ భాషను మొదటి భాషగా చేయడాన్ని కూడా ఆయన విమర్శించారు.

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. శాస్త్రి, సమన్వయ కార్యదర్శి శ్రీ వి. ఎస్. మాథుర్ కూడా ప్రసంగించారు.

సదస్సు కన్వీనర్, ఆహ్వానసంఘపు సభ్యుడు శ్రీ పి.వి. రావువారి వందన సమర్పణతో సభ ముగిసింది

శ్రీ కార్మానాలు

జాతీయ స్థాయిలో ఒకే విద్యావిధానం వుండాలని, డిగ్రీ తరగతులకు ఉచితంగా విద్యా బోధన జరగాలని, విద్యా విషయక నెమ్మదిని విధింపవచ్చునని జాతీయ స్థాయి విద్యా సదస్సు తీర్మానించింది.

"భారతదేశంలో ప్రస్తుత, రేపటి విద్యా సవాలు" అన్న అంశంపై సదస్సు జరిగింది.

పూర్తిగా చక్కబడ్డదైన స్వతంత్ర ప్రతిపత్తికలిగినవిద్యాసంస్థలసుంచ్చుటుచేయాలని, విద్యావిషయిక విధానాలను రూపొందించడంలో అధ్యాపకులకు భాగస్వామ్యం కల్పించాలనికూడా తీర్మానించింది.

ప్రతి రాష్ట్రంలో ఉన్నత విద్యకు వ్యయం ప్రతిపత్తికలిగిన బోర్డు వుండాలని సిఫారసు చేసింది.

# అధికోత్పత్తి సాధన పద్ధతులు బోధించే ప్రత్యేక కార్యక్రమం

## సస్యరక్షణ శిక్షణా కేంద్రానికి ముఖ్యమంత్రి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3— అధికోత్పత్తికై, అవలంబించవలసిన వ్యవసాయ పద్ధతులను రైతులకు బోధించడంకోసం సస్యరక్షణ శిక్షణా కేంద్రం ప్రత్యేక కార్యక్రమం చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు సూచించారు.

నేడు సస్యరక్షణ శిక్షణా కేంద్రంలో ఎనిమిదిలక్షల రూపాయల విలువ జేసే ఆపరేట్ ప్రెస్ కెమెరా, వాయిస్ రికార్డర్‌ను ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి ఈ సూచన చేశారు.

సభకు వ్యవసాయ మంత్రి శ్రీ జె. దొడ్డాకారావు అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, వ్యవసాయోత్పత్తులను పెంచడానికి గైకొనవలసిన పద్ధతులను, పండలకు పట్టే చీడలను నిర్మూలించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేసేందుకు గ్రామీణులకు బట్టబయలుగా శిక్షణ ఇవ్వాలని సూచించారు.

"ఈ ఏడాది అధికోత్పత్తి సాధించాలనే లక్ష్యంతో మనం ముందుకు పోతున్నాం. ఈ సంవత్సరం వ్యవసాయ రంగంలో సువర్ణాక్షరాలతో లిఖించదగినట్టిదని నా నమ్మకం. ప్రస్తుతం తెలంగాణా, రాయలసీమలలో పరిస్థితి ప్రాజెక్టుల క్రింద రెండో పంటకు సరిపడినన్ని జలాలు వున్నాయి. అందువల్ల చీడ పుడుగులను అరికట్టేందుకు ఇప్పటి నుంచే మనం జాగ్రత్త పడాలి. ఈ కార్యక్రమంలో సస్యరక్షణ శిక్షణా సంస్థ రాయలసీమలో పరిస్థితి" అని ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ రాబోయే సమస్యలు గతంలో ఏర్పడిన లోటును తీర్చగల మన్న నమ్మకం వుందని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ దొడ్డాకారావు ఉపన్యసిస్తూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోవున్న వ్యవసాయ శాఖలోని సిబ్బంది ఎంతో తక్కువ అయినప్పటికీ భారంతా రాయలసీమ రైతులకే కృషి చేస్తున్నారన్నారు.

గత సంవత్సరం నుంచి ఎక్కువ దిగుబడి నిచ్చే విత్తనాలను వాడుతున్నటికీ, పంటలకు దుగ్మతలు కూడా ఎక్కువ వస్తున్నాయన్నారు. అందుచేత, వ్యవసాయ ఉన్నతి సరణాదికారులకు తక్కువ శిక్షణ ఇచ్చి, ఎంతో ప్రచారంచేసి వాటిని సాధ్యమైనంతవరకు ఎదుర్కొనడం జరిగిందని చెప్పారు. పంట ఉత్పత్తి దృష్ట్యా రైతంగానికి తగిన సూచనలు ఇవ్వడానికై రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో కూడా శిక్షణా కేంద్రాలు నెలకొల్పాలని శ్రీ దొడ్డాకారావు చెప్పారు. అలాగే మార్కెటింగ్ అవకాశాలు కూడా ఎంతో అభివృద్ధి చేయవలసిన అవసరం వుందని అన్నారు.

తొలుత వ్యవసాయ ఉత్పత్తుల కమిషనర్ శ్రీ కె. వి. లాల్ స్వాగతోపన్యాసం చేస్తూ, గత పది సంవత్సరాలుగా ఈ సస్యరక్షణ శిక్షణా కేంద్రంలో వివిధ రంగాలలో ఎనిమిదివేల మందికి వివిన్న సాంకేతిక విషయాలలో శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.

వ్యవసాయ శాఖ డైరెక్టరు శ్రీ టి. ఎస్. ఆర్. రావు వందన సమర్పణ చేశారు.

# గాంధి హత్య గురించి వారం ముందుగానే కెట్కార్‌కు తెలుసు

## కోర్టులో సాక్ష్యమిస్తూ పోలీసు అధికారి ప్రకటన

పూణె, డిసెంబరు 3— ఢిల్లీలో గాంధి హత్య జరగబోతున్నదనే విషయం 1948 జనవరి 28 నాటికే, ఒక వారానికి ముందు పత్రిక మాజీ ఎడిటర్ శ్రీ వి. జి. కెట్కార్‌కు అప్పటికంగా తెలుసు.

గాంధి హత్యకు కుట్ర గురించిన సమాచారం తెలిసి కూడా దర్యాప్తుద్వారాన్ని ఆలోచనపై శ్రీ కెట్కార్‌పై విచారణ జరుగుతున్నది. విచారణలో డెప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ముద్గిల్ నేడు ఈ విషయం తెలిపారు.

# యజమాని చేతిలో నౌకరు మృతి

## దొంగతనం ఆరోపణపై తీవ్రంగా కొట్టిన ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3— చేతి గడియారం అపహరించాడనే ఆరోపణపై యాదవి వెంకటేశు అనే 12 ఏళ్ల బాలుడిని కొట్టినందున సంభవించిన చిత్తూరుజిల్లాలోని అలతూరు కాపు లక్ష్మీశ్వరంలో గతనెల 30 న జరిగినట్టు పోలీసు ప్రధాన కార్యాలయానికి ఆలస్యంగా అందిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

చెంగల్‌రాయ నాయుడుకు చెందిన చేతిగడియారాన్ని అపహరించాడనే అనుమానంతో వేణుగోపాల నాయుడు, నాగమణుడు నాయుడు, చెంగల్‌రాయ నాయుడు, మల్లినాయుడు, దొరస్వామి నాయుడు అనువాడు కలిసి యాదవి వెంకటేశు కాళ్ళు, చేతులు కట్టివేసి తీవ్రంగా కొట్టడంవల్ల అక్కడికక్కడే మరణించినట్టు పోలీసు వర్తమానంలో పేర్కొన్నారు.

వెంకటేశు, వేణుగోపాలనాయుడు ఇంటిలో పనిచేసే బాలుడని తెలుస్తున్నది.

చెంగల్ రాయనాయుడు ఇంటి ఆయిల్ మిల్లు వెంకటేశు శవాన్ని పడవలోనుంచి ఉరుకుండ ఆతని తండ్రి శీతయ్య స్వాధీనపరచుకొన్నట్టు కూడా వర్తమానం వల్ల తెలిసింది.

# యుద్ధాల పరిమితి, నిరాయుధీకరణకోసం కృషి

## —ఇండియా, జకోస్లావాకియా సంయుక్త ప్రకటన విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 3— రాజకీయ రంగంలో సామరస్యంకోసం జరిగేకృషి, ఆయుధాల పరిమితి, నిరాయుధీకరణ రంగాలకు కూడా విస్తరింపజానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఇండియా, జకోస్లావాకియాలు నేడు విజ్ఞప్తి చేశాయి.

ఈ సందర్భంగా ఆయుధాల ఉత్పత్తికి జరిగే పోటీని వెంటనే ఆపాలని, సమర్థమైన అంతర్జాతీయ పర్యవేక్షణలో అణ్వస్త్ర నిరాయుధీకరణ జరగాలని కూడా వారు పేర్కొన్నారు.

జకోస్లావాకియా విదేశాంగ మంత్రి బహుస్లావ్ క్నోవిక్ అయిదురోజుల పర్యటన పూర్తయిన సందర్భంగా వెలువడిన సంయుక్త ప్రకటనలో ప్రపంచ నిరాయుధీకరణ జరగాలన్న విషయాన్ని ఉభయ దేశాలు సమర్థించాయి. ఈ సదస్సులో అణ్వస్త్ర దేశాలతోపాటు అన్ని దేశాలు పాల్గొనాలని కోరారు.

యూరప్ భద్రతా సదస్సు విజయవంతంకావడంలో మూతన శకం ఆరంభమైనదని ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపఖండంలో సాధారణ సంబంధాలు నెలకొల్పడంలో ఇండియా కృషిని జకోస్లావాకియా ప్రశంసించింది.

శాంతి, అభ్యున్నతికోసం, అఖిల విధానం నిర్వహిస్తున్న పాత్రను ఉభయ పక్షాలు పర్యాలోచించాయి. అలీన దేశాల సంఘీభావాన్ని పరిరక్షించడంకోసం ఇండియా చేస్తున్న కృషిని జకో మంత్రి అభినందించారు.

వియత్నాం, లావోస్, కంబోడియా ప్రజల చారిత్రాత్మక విజయంపట్ల సంయుక్త ప్రకటనలో సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు కొరియాలు విలీనం కావాలన్న కొరియా ప్రజల కోర్కెను ప్రకటనలో మద్దతు తెలిపారు.

హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచేందుకు మార్గాలు అన్వేషించేందుకుకూడా ఉభయపక్షాలు అంగీకరించాయి.

బంగ్లాదేశ్‌లో ఇటీవలి పరిణామాలపట్ల జకో మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పరిణామాలు ఉపఖండంలో శాంతికి ప్రమాదకరంగా పరిణమించవచ్చన్న భయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, నాగార్జునసాగర్ జాతీయ సంపద అని, దేశ అవసరాలకు అదిచాలా ముఖ్యమని, "జాతికి కీలకమైన ఆ ప్రాజెక్టును కేవలం రాష్ట్ర పనులుపైననే వదలివేయజాలమని" ఆయన అన్నారు. అందుచేతనే ఈ సంవత్సరం కేంద్రం ప్రత్యేకంగా నిధులను కేటాయించినదని, వచ్చే సంవత్సరం కూడా అదేరీతిలో నిధి కొనసాగగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ప్రపంచ బ్యాంకు సహాయం గురించి ప్రస్తావించగా, "కొంత విదేశీ సహాయం పెట్టాలి అనిస్తే దానిని, దీనిని ఈ ప్రాజెక్టుకు మళ్ళించవచ్చునని" ఆయన అన్నారు.

1980 నాటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టులో విద్యుదుత్పాదన సాధ్యంకాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

# 'కథారచనకు శైలి, శిల్పం ముఖ్యం'

## శ్రీ డి. వెంకట్రామయ్య వివరణ

హైదరాబాద్, డిసెంబరు 4— కథా వికాసానికు శైలి, శిల్పం రెండూ ముఖ్యం అని, ప్రతి కథ ఒక ప్రత్యేకతను సంతరించుకొని వుండాలని ప్రముఖ కథా రచయిత శ్రీ డి. వెంకట్రామయ్య చెప్పారు.

జాతీయ గ్రంథాలయ అష్టమ వార్షికోత్సవాల సందర్భంగా ఇటీవల నాంపల్లి గ్రంథాలయంలో శ్రీ వెంకట్రామయ్య 'నేటి తెలుగు కథ' అనే అంశంపై ప్రసంగించారు.

ఈ వార్షికోత్సవాల సందర్భంగా నవంబరు 14నుంచి, 20వ తేదీ వరకు గ్రంథాలయంలో కళా ప్రదర్శనలు కూడా నిర్వహించడం జరిగింది.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ డి. దేవరాజ్ అర్స్ వెంటనే రాష్ట్ర స్థాయిలో కన్నడాన్ని పరిపాలనా భాషగా ప్రవేశపెట్టడానికి ఆటంకం సంబంధమైన పెక్కు ఇబ్బందులు వున్నాయని పేర్కొన్నారు.

# శ్రీ రఘురామయ్యతో శ్రీలంక మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 3— శ్రీలంక గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పీటర్ కానెమాన్ నిన్న ఉపయం కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యతో ఇక్కడ చర్చలు జరిపారు.

ఈ సమావేశానికి స్టేట్ మంత్రి శ్రీ భగత్, కార్యదర్శి శ్రీ ఎ. ఎన్. బెనర్జీ కూడా హాజరైనారు.

గృహ నిర్మాణ సమస్యపై ద్విపక్షీయ దేశాల సంప్రదింపుల్ని పటిష్టం చేయవలసిన అవశ్యకత కలదని, సాధ్యమైతే సంఘం ప్రాతినిధికను మరింత విస్తృతం చేయాలని ఉభయ దేశాల మంత్రులు ఉద్ఘాటించారు.

# 'ప్లానింగ్ లోపానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిదర్శనం'

## —శ్రీ పి. ఎన్. హక్సార్ వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 3— లోపభూయిష్టమైన ప్లానింగ్‌కు నాగార్జునసాగర్ ప్రాజెక్టు సృష్టమైన ఉదాహరణ అని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ హక్సార్ నే డిక్కడ అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాల్పై ఎంతో పెట్టుబడి తంలో ధనం వృథా అయినదని, జలాలు ఇరిగేషన్‌కు కాని, విద్యుదుత్పాదనకుకాని ఉపయోగించుకోవడానికి వీలుండదని ఆయన అన్నారు.

నే డిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, నాగార్జునసాగర్ జాతీయ సంపద అని, దేశ అవసరాలకు అదిచాలా ముఖ్యమని, "జాతికి కీలకమైన ఆ ప్రాజెక్టును కేవలం రాష్ట్ర పనులుపైననే వదలివేయజాలమని" ఆయన అన్నారు. అందుచేతనే ఈ సంవత్సరం కేంద్రం ప్రత్యేకంగా నిధులను కేటాయించినదని, వచ్చే సంవత్సరం కూడా అదేరీతిలో నిధి కొనసాగగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

ప్రపంచ బ్యాంకు సహాయం గురించి ప్రస్తావించగా, "కొంత విదేశీ సహాయం పెట్టాలి అనిస్తే దానిని, దీనిని ఈ ప్రాజెక్టుకు మళ్ళించవచ్చునని" ఆయన అన్నారు.

1980 నాటికి నాగార్జునసాగర్ ప్రాజెక్టులో విద్యుదుత్పాదన సాధ్యంకాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

# బంగ్లాదేశ్ పరిస్థితిపై భారత, ఈజిప్టు రాజ్యాధినేతల చర్చలు

కైరో, డిసెంబర్ 3— బంగ్లాదేశ్ పరిణామాలతోసహా వివిధ సమస్యలపై భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహమద్, ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్‌సాదత్ నే డిక్కడి రెండున్నర గంటలపేపు చర్చించారు.

భారత ఉపఖండంలో పరిస్థితి, పశ్చిమాసియా తదితర ప్రపంచ సమస్యలపై వారు సంప్రదింపులకు చేశారు. ఆసియాఖండంలో అస్థిరతపట్ల వారుతమ ఆందోళన వ్యక్తంచేశారు. భారత, బంగ్లాదేశ్, పాకిస్తాన్ ప్రజల శ్రేయస్సుకు ఉపఖండం సుస్థిరత ప్రధానమని వారు ఏకీభవించారు.

# తెలుగు కార్టూనిస్టుల సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 3— తెలుగు కార్టూనిస్టుల సమావేశం వచ్చే జనవరి 11 వ తేదీన అమ్మం కళావారిపత్రికా సహకారంతో అమ్మంలో జరుగుతుందని, ఈ సమావేశానికి తెలుగు కార్టూనిస్టులు ఎక్కడెక్కడవున్నా హుటాహుటి ఎంట్రీలతో హాజరుకాగోరుతున్నామని హైదరాబాదులోని తెలుగు కార్టూనిస్టులతో ఇందు నిమిత్తం ఏర్పాటైన కార్యనిర్వాహకవర్గం వారు ఒక విజ్ఞప్తి చేశారు. వివరాలకు కార్యదర్శి, తెలుగు కార్టూనిస్టుల సమావేశ కార్య నిర్వాహక వర్గం, 8-6-102/ఎ, బషీర్‌బాగ్, హైదరాబాదు (500029) చిరునామాకు వ్రాయవలసిన కూడా వారు కోరారు.

# జంటనగరాలలో సవరించిన కిరోసిన్ ధర

హైదరాబాద్, డిసెంబరు 4— జంటనగరాలలో బోయగూడ, చిల్లరగా కిరోసినాయిల్ ధర మొన్నటివరకు ఈ క్రింది విధంగా సవరించారు :

చిల్లర అమ్మకం వర్తకులకు అమ్మే బాటిలర ఒక లీటరు 1-24. వినియోగదార్లకు చిల్లర ధర ఒక లీటరు 1-29.

# తెలుగులో డాక్టరేట్ డిగ్రీ

వాషింగ్టన్, డిసెంబర్ 4— అంతర్జాతీయం: కృష్ణపక్షం" అన్న అంశంపై తమ సమర్పించిన శ్రీ భారా రామనాథ్ శాస్త్రికి అంధ్ర యూనివర్సిటీ తెలుగులో "డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ" డిగ్రీ ప్రదానం చేసింది.

— అధికారిక డీలర్లు —

ఏలూరు
శ్రీ జ్ఞానసాలి రేడియో కార్పొరేషన్
వెంకట్రామా టాకీస్ పక్క

భీమవరం
రాయల్ రేడియో కార్పొరేషన్
ఎ. పి. రోడ్

తాడేపల్లి గూడెం
నేషనల్ ప్యారీ ఎంపోరియం

తణుకు
శ్రీనివాస రేడియో ఇంజనీర్స్
వెంకటేశ్వర రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్

సర్పవరం
దుర్గా ఎలక్ట్రానిక్స్

గుడివాడ
నరేంద్ర రేడియో అండ్ ఎలక్ట్రానిక్స్

కంచిరచెర్ల
శ్రీనివాస రేడియో స్టోరు

ఒమ్మం
అలంగాలా ఎజెన్సీస్
గాంధీ చౌక్

ఛిద్రాచలం
[illegible]

రాజమండ్రి
నేషనల్ రేడియో హౌస్


# పారిశ్రామిక వివాదాలపై మారటోరియం విధించే యోచన

## —కార్మిక మంత్రి శ్రీ అంజయ్య ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 3— పారిశ్రామిక వివాదాలపై మారటోరియం విధించాలని రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా యోచిస్తున్నదని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య నే డిక్కడ ప్రకటించారు.

సమ్మెలవల్ల కాని, లాకౌట్లు లేక లే అవ్ల వల్ల కాని పని విరమణలను నివారించడానికి ఈ చర్య అవసరమని ఆయన అన్నారు. అయితే కార్మికసంఘం నిర్మించిన వేతనాలు చెల్లించడానికి కార్మికులకు తదితర వసతులూ కల్పించడానికి యాజమాన్యాలు అంగీకరించే ఎడలో అది సాధ్యపడగలదని ఆయన అన్నారు.

ఈ విషయంపై ట్రేడ్‌యూనియన్లు, యాజమాన్యాల ప్రతినిధులను సంప్రతించగలనని ఆయన అన్నారు.

# శ్రీ బారువాయే కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఉంటారని పార్టీ కార్యదర్శి ప్రకటన

తండిగార్, డిసెంబరు 3— కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ డి. కె. బారువాయే కొనసాగుతారని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్ ఇమామ్ నేడు ప్రకటించారు.

ఆయన ఆరోగ్య కారణాలవల్ల పదవి నుంచి వైదొలగాలని యోచిస్తున్నట్లు వెలువడిన వార్తలను శ్రీ ఇమామ్ ఖండించారు.

# పాపం ప్రొఫ్యూమోకు చివరకో బిరుదు

లండన్, డిసెంబరు 3— క్రిస్టీన్ కీలర్ అనే పడుపుకత్తె ప్రణయం రచ్చకెక్కి పదవీ భ్రష్టుడై ఒక పుష్కరంపాటు అజ్ఞాతంగా జీవితం గడిపిన బ్రిటిష్ యుద్ధతంత్ర శాఖ మాజీ మంత్రి జాన్ ప్రొఫ్యూమోకు "కమాండర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్" అనే బిరుదు ఇచ్చి ఎలిజబెత్ రాణి నిన్న సత్కరించారు.

బకింగ్‌హాం రాజసౌధంలో బిరుదు ప్రదానోత్సవం జరిగింది. లండన్ నగరంలో బిరుదేదలు వివరించే 'పెన్టెండ్' ప్రాంతంలో "సంతసేవ" చేసినందుకై ఆయనకు ఈ బిరుదు ఇచ్చారు.

బిరుదు ప్రదానం సందర్భంగా రాణిగారి ప్రశంసా వ్యాక్యాలు, దానికి తన సమాధానం గురించి వెల్లడించడానికి ప్రొఫ్యూమోను నిరాకరించారు. మందహాస వదనాలతో ప్రొఫ్యూ

# శ్రీ సి. ఎస్. రావుకు "దర్శక సమ్రాట్" బిరుదు ప్రదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, డిసెంబరు 1 — "ఆంధ్ర చలనచిత్ర రంగంలో అపూర్వ కళాఖండంగా 'దేవుడు' చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ సి. ఎస్. రావు మరిన్ని అగ్రశ్రేణి దర్శకుల నుండి ఉత్తమ కళాఖండాలైన చిత్రాలు మరిన్ని రావాలని" మైసూరు పి. ఆర్. కాలేజీ పి. ఆర్. కాలేజీ పూర్వ విద్యార్థి సంఘం వారు శ్రీ సి. ఎస్. రావుకు నిర్వహించిన సన్మాన సభలో ఎడుపుడు వక్తలు ఆకాంక్షించారు.

పరకు పి. ఆర్. కాలేజీ పూర్వ విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. కృష్ణజీ అధ్యక్షత వహించారు.

ఈ కళాశాల పూర్వ విద్యార్థియై చలనచిత్ర రంగంలో అగ్రశ్రేణి దర్శకులుగా వున్న శ్రీ డి. వి. ఎస్. రాజు, శ్రీ వి. రాజేంద్రప్రసాద్‌ల సహకారంతో శ్రీ సి. ఎస్ రావు కళాశాలలో "నాటక మందిరాన్ని నిర్మించడానికి కృషి చేయాలని, కళాశాల కంటార్కోత్సవాలు త్వరలో జరపాలని పూర్వ విద్యార్థి సంఘం కృషి చేస్తున్నదని. ఆ సమయానికి "నాటక మందిరం" నిర్మించబడేటట్టు చూడాలని శ్రీ సి ఎస్. రావుకు శ్రీ కృష్ణాజీ విజ్ఞప్తి చేశాడు

శ్రీ సి ఎస్. రావుకు పూర్వ విద్యార్థి సంఘం తరపున శ్రీ రామదాసు మోటారు ట్రాన్స్‌పోర్టు కంపెనీ వ్యవస్థాపకులు శ్రీ వక్కా సూర్యనారాయణమూర్తి సూతన శాలువాతో చందన పళ్ళ కాంతారావు చిన్న సన్మానం చేశారు.

సభికుల హర్షాతిరేకాలతో శ్రీ రావుకు "దర్శక సామ్రాట్" బిరుదాన్ని శ్రీ వక్కా సూర్యనారాయణమూర్తి ప్రదానం చేశారు.

ప్రారంభంలో పూర్వ విద్యార్థి సంఘ కార్యదర్శులు శ్రీ కాశీ చైతన్య కృష్ణమూర్తి స్వాగతం పలికారు.

సభికుల హర్షధ్వనుల నిర్మించాలనే సూత్రధారి శ్రీ ఎస్. రావు ప్రసంగిస్తూ తన జీవితంలో ఉత్తమ చిత్రంగానే తన చిత్రాన్ని చూస్తానని తనకు పోటీలేదు నిర్మాత సహకారం లభించకపోయినా చూడటం కూడా దుర్భరమని బాధపడుతున్నదని అయన పేర్కొన్నారు.

చిత్రాలలో ప్రస్తుతం వస్తున్న పరిణామాలు పూర్తిగా తొలగిపోవాలనే తోటి దర్శకులతో పాటు ప్రభుత్వం నుండి పన్నుసమాజం నుండి కలిగించే సేవలు విద్యావిధానాన్ని దూరం చేయడం ఎ సంస్కరణ నైనా ప్రోత్సహించాలి అయితే అవసరమైనవి ప్రభుత్వం కాని ఇతరులు కాదని అన్నారు.

"తను ఇంతటి దర్శకుడిగా రూపొందించిన ఘనత తండ్రి స్వర్గీయ సి. పుల్లయ్య, తల్లి తెలుగు చిత్ర నిర్మాత హెచ్. ఎం. రెడ్డి తనకిన్నో విధాల సహకరించి ప్రోత్సహించాడని శ్రీ గుమ్మడి రాయి బ్రహ్మం గారికే ఈ సన్మానం చెందు నని" అంటూ శ్రీ రావు తమ ప్రసంగం ముగించారు.

శ్రీ కందుకూరి చినరావు కృతజ్ఞతా సభ్యుడు సమర్పణ చేశారు.

కడపలో తాళ్ళపాక అన్నమాచార్య సంస్మరణ స్థూపానికి గవర్నరు శ్రీ ఎన్. చెంచయ్య రెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. చిత్రంలో గవర్నరు దంపతులు, రాష్ట్రపతి శాసనసభ్యురాలు శ్రీమతి ఎస్. వనితమ్మ, జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సూర్యనారాయణ రెడ్డి గార్లను చూడవచ్చు.

# ఏదేశీ ఎగుమతులకు అర్హమైన వస్త్రాల ఉత్పత్తి

## —నేత కార్మికులకు మంత్రి కేశవులు ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, డిసెంబరు 4—అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవాల సందర్భంగా నరసన్నపేటలో 13 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన మహిళామండలి భవనానికి రాష్ట్ర ఎంపాయతీ రాజ్ శాఖ మంత్రి శీలంకలాపు అప్పలనాయుడు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభలో రాష్ట్ర చేనేత పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు మాట్లాడుతూ దేశ జనాభాలో మూడు కోట్ల మంది చేనేత కార్మికులు అని వారిలో 40 లక్షల మంది ఈ రాష్ట్రంలోనే వివసిస్తున్నారని అన్నారు.

ఓదేశమారక ద్రవ్యార్జనకు తోడ్పడే విదేశీ ఎగుమతులకు అర్హమైన వస్త్రాలను ఉత్పత్తి చేయవలసిందిగా ఆయన చేనేత కార్మికులను సూచించారు.

పట్టు పరిశ్రమను అభివృద్ధికి అన్ని వసతులు, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

తొలుత మంత్రి శ్రీ కె. వి. కేశవులు నరసన్నపేట కేంద్రానికి రెడీమేడ్ దుస్తుల ఉత్పత్తి కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వెంకట నారాయణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ రజతోత్సవాలలో జరిగిన మహత్తర కృషి గురించి ప్రస్తావించారు.

అంతకుముందు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ నిమ్మ రామినాయుడు జూనియర్ కాలేజిని డిగ్రీ కాలేజీగా మార్చాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు.

శ్రీ పోలా సీతారాములు సభికులకు స్వాగతం చెప్పారు. సభలో బి. పరోక్ష నమ్మ (ఎం. ఎల్. ఎ.) కె. ఎ. ఎస్. ముక్త (ఎం. ఎల్. ఎ.) ఆర్. వి జి కె రంగారావు (ఎం. ఎల్. ఎ.) కూడా మాట్లాడారు.

డుర్బులవర్గాల ప్రతినిధి శ్రీ పార్వతీశం ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు

సభకు హాజరైన ప్రముఖులలో పి. పి. సి. కార్యదర్శులు శ్రీ టి. హాయగ్రీవాదారి, వెంకట్రామయ్య, శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి దాసదాసు కలరు. శ్రీ టి. బాబ్జి వందన సమర్పణ చేశారు.

### శ్రీ రేలంగి మృతికి గీత కార్మికుల సంతాపం

విశాఖపట్నం డిసెంబరు 4—విశాఖపట్నం అప్పర హోటల్‌లో ఇటీవల రాష్ట్ర గౌడ, శెట్టి బలిజ, ఈడిగ, శ్రీ కాయనయాత్ర గీత పని కులాల సమాన్య ప్రతినిధులు సమావేశమై పద్మశ్రీ రేలంగి వెంకట్రాపయ్య మృతికి సంతాపం ప్రకటిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు. సమావేశానికి సమాన్యఅధ్యక్షుడు శ్రీనారాయణరావుగౌడ్ అధ్యక్షత వహిస్తూ శ్రీ రేలంగి వెంకట్రాపయ్య 1969 వ సంవత్సరంనుంచి సమాన్యుని గౌరవ అధ్యక్షులుగా పుండి సంస్థకు చేసిన సేవలను, ఆయన త్యాగనిరతిని వివరించారు.

సర్వశ్రీ పానాయణదేవ, రాపగోని ఈశ్వరయ్య, జి. కె. రావు, ఇడిదోయిన బంగారయ్య, సంపంగి వరదేశ తదితరులు శ్రీ రేలంగి సేవాతత్పరతని ప్రస్తావించి ఆయనకు జోహారు అర్పించారు.

సమావేశం సభ్యులు తీర్మానం ఆమోదించిన మీదట రేలంగి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# ప్రధాని విధానాలు

## సరసరావుపేటలో శ్రీ రాజశేఖరరెడ్డి విమర్శ, సమర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సరసరావుపేట, డిసెంబరు 4—అరాజకాన్ని సృష్టించి, విద్రోహ చర్యలకు పాల్పడబోతున్న శక్తులపట్ల జాగ్రత్తగా వుండాలని శ్రీమతి ఇందిరాగాంధి సరళంలో సరళమైన చర్య తీసుకోవాలని. అలా చేయనివలనే బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాలు ఇండియాలో జరిగి వుండేవని భారతకమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శి సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఇటీవల ఇక్కడ జరిగిన స్థానిక సమావేశాలలో విమర్శించారు.

స్థానిక ఎస్. బి. కె. కాలేజీలో జరిగిన పబ్లిక్ మీటింగ్‌లో సాయంత్రం పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఈ సమావేశానికి గుంటూరు జిల్లా కలెక్టరు, ఎస్. పి. ఎస్. ఆర్. ఆర్. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. రావు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ పరిణామాలు ప్రపంచపు ప్రజాస్వామ్యవాదులు, స్వాతంత్ర్య ఆకాంక్షలు ఎక్కువగా వున్నప్పుడు, ప్రభుత్వాలు ప్రజలకు నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

"కాంగ్రెస్ శ్రేణులు ఇందిరాగాంధి వ్యూహాలు ప్రతిపక్ష కార్యకర్తలను మాత్రమే లేదు కాంగ్రెస్ కార్యకర్తలను కూడా అయోమయానికి గురిచేస్తున్నాయి అని పేర్కొంటూ కార్యకర్తలు కార్యక్షేత్రంలో అప్రమత్తులు కావలసినవి. అని పిలుపునిచ్చారు.

శ్రీ బాలకృష్ణారావు ఆధ్వర్యంలో ఎ. ఎ. ఎ.

# దొంగ సర్టిఫికెట్లు ఇచ్చిన నేరానికి ఇద్దరు అరెస్టు

బెంగుళూరు డిసెంబర్ 4—కొందరికి ఉద్యోగాలు సంపాదించడానికి తమిళనాడు, కేరళలకు చెందిన నిరుద్యోగులనుండి డబ్బులు పోగుచేసిన స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్లు ఇప్పించే ఆరోపణపై బెంగుళూరు పట్టణంలోని ప్రభుత్వ వ్రాతపని వాళ్ళకు ఉపాధ్యాయుని (పదమూడు 45 సంవత్సరాలు) తోసహా ఇద్దరు వ్యక్తులను నగర పోలీసులు అరెస్టు చేశారు.

నగర పోలీస్ కమిషనర్ శ్రీ యస్. ఎల్. చంద్రశేఖర్ ఈ సంగతిని విన్న పత్రికల వారికి చెప్తూ—బోగస్ సర్టిఫికెట్ 50 రూపాయలకు 'కొన్న' ఇద్దరు అభ్యర్థులు లా పట్టభద్రులు అవడానికి చేయాల్సిన యత్నంలోనే పట్టుబడ్డారనీ, వారిద్దరూ మాదా (శక్తి) పర్వతంలోకి వెళ్ళడానికి ప్రయత్నం జరిగింది చెప్పారు.

శ్రీ చంద్రశేఖర్ ఇంకా యిలా చెప్పారు: చైన్నయ్‌లోకి అభ్యర్థులను చేర్చుటానికి ఒకరు చేసిన విద్యాదు పర్యవసానంగా పాలీటెక్నిక్ ఈ అవేయోగం పట్టణ ప్రాంతం ఉందాడు. హెచ్. ఎ. ఎల్. లోని ఒక ప్రభుత్వ వ్రాతపని వాళ్ళకు ఇలాగే మోసంలో పడ్డారనీ ఉద్యోగార్థులు దొంగ సర్టిఫికెట్లు ఇప్పించి ఉద్యోగాలు ప్రసాదించి మోసగించే ప్రయత్నం జరిగిందనీ, ఆ ఉద్యోగ వాళ్ళకు ప్రభుత్వోద్యోగాలు కలిగించి ఉద్యోగులను తయారుచేసి వారు చదువు దాటుకుని దొంగ సర్టిఫికెట్లు ఇప్పించారని దర్యాప్తులో పోలీసులకు తెలిపారు.


## హోటల్ సుదర్శన్

(తిలాదుపాలి ప్రక్క) గుంటూరు (ఎ. పి.)

3 స్టార్ సౌకర్యాలు. ఫోన్: 22631 (7 లైన్లు) టెలెక్స్: "STAYWELL"

* ప్రత్యేక సౌకర్యం * 4-12-14వ తేదీ నుండి జరగబోయే ఎన్నికల ఫలితాలు రేడియో టీవీలో * సమస్త సౌకర్యాలతో ఎయిర్‌కండిషన్ గదులు.
* గ్రిల్ గదికి రాత్రి, పగలు, టేబిల్ సర్వీస్ * రెండు బార్లు 4 బాన్డ్ మ్యూజిక్ సౌకర్యాలు కలవు
* ఎయిర్‌కండిషన్డ్ రెస్టారెంట్ కడుపు నిండా భోజనం.
* మిని కాన్ఫరెన్స్ హాలు * పార్కింగ్ అర్కేడ్.

విజయవాడలో అథరైజ్డు డీలర్లు :

శ్రీ రామకృష్ణ రేడియో సర్వీస్, బ్రకాశం రోడ్
రాబీకపుల్ ఫర్నిచర్, బందరు రోడ్
రామా మెషినరీ, గాంధీనగర్
రజియా ఎలక్ట్రానిక్స్, కిరాణాలు వీధి
శ్రీ కృష్ణ కమ్యూనికేషన్ కార్పొరేషన్, పీనెంట్ రోడ్
శ్రీనివాస రేడియో సెంటర్, నాలుగు స్తంభాలు సెంటర్







Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao.

★ హక్కులు : హక్కు గోదావరి పిక్చర్స్ : దాన్కుల మోహన్ (కెమెరా & డైలాగ్) కార్పొరేషన్ కాకినాడ. ★ డైలాగ్ : శ్రీకాకుళం బ్రదర్స్ : సత్య ఇంటర్ నేషనల్ డిస్ట్రిబ్యూటర్స్, డైలాగ్ (హిందీ) ★ లాబరేటరీ : రమణా మూవీస్, కడప. ★ తెలంగాణా : శ్రీమంత పిక్చర్స్, హైదరాబాద్.